ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 31 మార్చి 2026 | Tuesday 31 march 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00
సంపుటి: 28 సంచిక: 09 | Vol.No 28 Issue No .09
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన
- నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం
- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ్ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి30 : ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం మిగతా2లో..

## క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాలు

- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్



హైదరాబాద్,మార్చి30 : క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల మొబైల్ వాహన సేవలను మెదక్ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కోరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ప్రిలిమినరీ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాన్ని మిగతా2లో..

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

- త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికి రావాలి
- మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్



వాషింగ్టన్,మార్చి30 :ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని మిగతా2లో..

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

- ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు
- సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు
- నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



న్యూఢిల్లీ,మార్చి30 : చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే మిగతా2లో..

## గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

- ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ



హైదరాబాద్,మార్చి30 : గిగ్ వర్కర్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. గిగ్ వర్కర్ల బిల్లును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ లో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి వివేక్.. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామని అన్నారు. గిగ్ వర్కర్లతో స్వయంగా మాట్లాడి డ్రాఫ్ట్ బిల్లు రెడీ చేశామని అన్నారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల డ్రాఫ్ట్ బిల్లుపై కంపెనీలతో 5 సార్లు మీటింగులు పెట్టామని...చట్టం తీసుకొస్తే కంపెనీలకు ఎలాంటి నష్టం మిగతా2లో..

## సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదే

- అవే బియ్యంతో ప్రజాప్రతినిధులకు లంచ్: ఉత్తమ్



హైదరాబాద్,మార్చి30 : సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇవాళ్టి(మార్చి 30)తో సన్నబియ్యం పంపిణీ పథకానికి ఏడాది మిగతా2లో..

## ఉద్యకారులు లేకుంటే మనమంతా లేనట్లే

- సిఎం, మంత్రులు కూడా ఉండేవారా?
- వారికిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి
- మండలిలో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి30 : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం మిగతా2లో..

## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

- వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి
- గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ



హైదరాబాద్,మార్చి30 : జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న మిగతా2లో..

## కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్

- ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి
- వట్టినాగులపల్లిలో బాధితులకు కెటిఆర్ పరామర్శ
- అండగా ఉంటామని హామీ



హైదరాబాద్,మార్చి30 : సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని మిగతా2లో..





## లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

- వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి
- ఎపి నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన
- మావోయిస్ట్ ఉద్యమం కనుమరుగైందన్న నారాయణ

అమరావతి,మార్చి30 :మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ముందు లొంగిపోయారు. దాదాపు 36 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నారాయణ సహా మొత్తం 9 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, మిగతా2లో..

## పొంగులేటిని బర్తరఫ్ చేయండి

- గవర్నర్‌కు బిఆర్ఎస్ విజ్ఞప్తి



హైదరాబాద్,మార్చి30 : ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. మిగతా2లో..

## హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

- యువత రాజకీయాల్లోకి రావాలి... టిడిపి అవకాశం ఇస్తుంది
- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం
- సూళ్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు
- ఇండ్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు
- గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు





తిరుపతి,మార్చి30 : రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మిగతా2లో..

## క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాలు

ఆయన లోక్‌భవన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనంలోని సౌకర్యాలను ఎంపీ రఘునందన్ రావు గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు. ఆస్పత్రిలో ఉండే స్క్రీనింగ్ సౌకర్యాలు ఇందులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే.. తగిన చికిత్స ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చన్నారు.

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ఎ÷-లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం' అని హెచ్చరించారు.

## పొంగులేటిని బర్తరఫ్ చేయండి

స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. లోక్ భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వేల కోట్ల ప్రజా సంపదను మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ ద్వారా కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష బృందం ఆరోపించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఆదివారం కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. మంత్రి పొంగులేటి రాఘవ కన్ స్ట్రక్షన్ ద్వారా అక్రమ మైనింగ్?కు పాల్పడుతూ ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై వ్యవహారాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో గత పదేండ్ల కాలంలో జరిగిన ప్రతి అక్రమ మైనింగ్‌పై పూర్తిస్థాయిలో సీబీ సీ-ఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్టు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదే

పూర్తయింది. ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్ లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కలిసి లంచ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్..సన్నబియ్యం ఆలోచన రేవంత్ రెడ్డిదేనన్నారు. రూ. 14560 కోట్లు సన్నబియ్యం కోసం ఖర్చుచేశామని చెప్పారు.ఇపుడు పేదలు కడుపునిండా తింటున్నారని అన్నారు. 86 శాతం మంది జనాలకు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టానికి తెలంగాణలో న్యాయం చేస్తామన్నారు. ఎంత ఖర్చైనా సన్నబియ్యం పథకం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల ఖాతాలో ఇప్పటి వరకు రూ. 40 వేల కోట్లు వేశామన్నారు ఉత్తమ్. ధాన్యం డబ్బులు 48 గంటల్లో రైతులకువేస్తున్నామని తెలిపారు.అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తున్నామన్నారు.

## ఉద్యకారులు లేకుంటే మనమంతా లేనట్లే

శాసనమండలిలో ఎమ్మెల్సీ విజయ శాంతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయినా.. ఇంకా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదన్నారు. ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి గుర్తుచేశారు. ఆయా కుటుంబాలకు నెలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ సైతం ఇచ్చామని ప్రభుత్వానికి వివరించారు. ఉద్యమకారులకు మనం తొలి ప్రాధాన్యం ఇస్తామని భరోసా కూడా ఇచ్చామని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఉద్యమకారులు తమను ప్రశ్నిస్తున్నారని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ విజయశాంతి వివరించారు. ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తి వేసి జూన్ 2వ తేదీ నాటికి వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇస్తామని హామీ ఇచ్చామని.. అది కూడా ఇంకా నెరవేరలేదని విజయశాంతి చెప్పారు. ఉద్యమకారులు లేకపోతే సీఎంలు, మంత్రులు ఉండేవారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ నెరవేరిస్తే మరో చరిత్ర అవుతుందని.. పట్టించుకోకుంటే చారిత్రక తప్పిదం అవుతుందని విజయశాంతి పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి సూచించారు

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరా గాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకు విస్తరించిందని అమిషా ధ్వజమెత్తారు.

## గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

ఉండదని వివరించామన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అండగా స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామన్నారు వివేక్. మొదటిసారి తప్పు చేస్తే రూ. 50 వేలు, రెండోసారి రూ. లక్ష, మూడోసారి తప్పు చేస్తే రూ. లక్షా 50 వేలు పెనాల్టీ విధిస్తామని స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిర్యాదుల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గిగ్ కార్మికుల రిజిస్ట్రేషన్, పర్యవేక్షణకు 'సామాజిక భద్రత , సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తారు. ఇందులో మహిళలు, దివ్యాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది.ప్లాట్‌ఫాం ఆధారిత కార్మికులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐడీ) కేటాయిస్తారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి అందుతాయి. అగ్రిగేటర్లు (సంస్థలు) జరిపే లావాదేవీల నుంచి 1శాతం నుంచి 2 వరకు నిధులను సేకరించి, వాటిని సంక్షేమ నిధికి జమ చేస్తారు. ఈ నిధిని కార్మికుల బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ , పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలకు ఉపయోగిస్తారు. యాజమాన్యాలకు, కార్మికులకు మధ్య వచ్చే తగాదాలను పరిష్కరించేందుకు బలోపేతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. ఇబ్బందుల నివారణకు ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు పనిచేస్తాయి. కార్మికులను పనిలో నుంచి తొలగించినా లేదా పేమెంట్లు ఆపేసినా.. తక్షణమే ఫిర్యాదు చేసేందుకు 'ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు' జిల్లా స్థాయి అధికారులతో కూడిన యంత్రాంగం ఉంటుంది. ఇంతకాలం యాప్ కంపెనీలు ఏ ప్రాతిపదికన ఆర్డర్లు ఇస్తున్నాయి, పేమెంట్లు ఎలా లెక్కిస్తున్నాయి అనే దానిపై స్పష్టత ఉండేది కాదు. ఇకపై యాప్ కంపెనీలు ఇష్టమొచ్చినట్లు రేట్లు తగ్గించడం, కార్మికులను ఇబ్బంది పెట్టడం కుదరదు. కార్మికులకు ఇచ్చే పేమెంట్లలో పారదర్శకత ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలకు జరిమానాలు విధిస్తారు.

# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు.

రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

# జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు.

సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. ఇలా ఉద్యోగులను కొత్త జిల్లాల వారీగా సర్దుబాటు చేయడానికి జీవో నం.317 తీసుకు వచ్చారు. . 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. జీవో నం.317 బాధితుల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు అప్పటి సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు.

కానీ ఇప్పటి వరకు ఆ సబ్ కమిటీ నివేదిక ఏమయ్యిందో అర్థం కాని పరిస్థితి. శాంతి కుమారి కమిటీ ఇచ్చిన నివేదిక బయట పెడితే తప్ప జీవో నం.317 బాధితులు ఎంతమంది అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. సబ్ కమిటీ తన నివేదిక సమర్పించి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం దానిని బయట పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని కవిత తెలిపారు.

# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్ధిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ అఔఉ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యతని అన్నారు.

# కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్

అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు.. తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

# లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని డిజిపి అన్నారు. అందరి కృషితో ఇది సాధ్యమైంది. కాల్పులు కూడా జరిగాయి, లొంగుబాట్లు కూడా జరిగాయి. మా పిలుపునకు స్పందించి 9 మంది లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. చెన్నూరు నారాయణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. మిగతా వారికి 24.20 లక్షలు అందిస్తున్నాం' అని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత గణపతి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి, భద్రతలు మరింత బలపడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే



పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు. 1990లో ఉద్దానంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు అనుకూలంగా పనిచేశాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో పనిచేశాను. నేను మావోయిస్టు ఉద్యమాల్లో చేరినపుడు పరిస్థితులు, ఇప్పుడు చాలా మారాయి. మేం పనిచేసిన ఆదివాసీ అటవీ ప్రాంతంలో అనేక మార్పులు వచ్చాయి. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా పార్టీ అప్డేట్ కాకపోవటమే ఈ వైఫల్యానికి కారణం. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా పార్టీ నిర్ణయాలు తీసుకోవటంతో ఈ పరిస్థితి వచ్చింది. మావోయిస్టు పార్టీ పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ అవలేదు, అందుకే ఏవోబీ సహా దేశ వ్యాప్తంగా పార్టీ కనుమరుగు అయింది' అని నారాయణ వివరించారు. 'సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలు మారలేదు. అందువల్లే పార్టీ ఇలా అయింది. పార్టీ హత్య చేసిన ఘటనల్లో నేను కూడా భాగస్వామి అయ్యాను. అయితే పార్టీ నిర్ణయాల్లో భాగంగా మాత్రమే అవి జరిగాయి. నాకు ఎవరితో వ్యక్తిగత విభేదాలు, శత్రువుత్వం లేదు. జరిగిన ఘటనకు నేను పశ్చాత్తాపపడుతున్నా' అని మావోయిస్టు నారాయణ చెప్పారు. నారాయణరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం. ఆయన దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1990లో పీపుల్స్ వార్‌లో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో దిట్ట అనే పేరు నారాయణకు ఉంది. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ.. పార్టీ ఎదుగుదలకు కృషి చేశారు. ఏపీ, ఒడిశాల్లో అనేక కేసులు ఆయనపై ఉన్నాయి.

# సంపాదకీయం

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పుడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెక్కుతారు. నదీ జలాలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి. ఏటా లక్షల క్యూసెక్కులు సముద్రం లో కలిసి పోకుండా ప్రణాళికులు చేపట్టాలి. అప్పుడే సాగు, తాగునీటి సమస్యలకు చెక్ పడుఉతంది.

# మారం జగదీశ్వర్, ఎస్.ఎం. హుస్సేనీలు టీఎన్జీఓ రాష్ట్ర నాయకులుగా ఏకగ్రీవ ఎన్నిక



(రాజధాని సమాచారం) నిజామాబాద్ మార్చ్30( విజన్ ఆంధ్ర ): తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల (టీఎన్జీఓ) సంఘంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గచ్చిబౌలిలోని టీఎన్జీఓ హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో ఎన్నికల అధికారి సుగుణాకర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. మొత్తం 19 పదవులకు సంబంధించి కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో, కార్యవర్గమంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారులు అధికారికంగా ప్రకటించారు. ౹తమ విజయం అనంతరం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... తమ నాయకత్వంపై నమ్మకం ఉంచిన జిల్లా అధ్యక్షులకు, కార్యదర్శులకు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే కాలంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తమ ఏకైక అజెండా అని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర నాయకత్వానికి మద్దతు తెలిపారు, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. ఎంప్లాయీస్ జేఏసీ మరియు టీఎన్జీఓ నిజామాబాద్ జిల్లా యూనిట్ ప్రతినిధులు రాష్ట్ర నాయకులను వ్యక్తిగతంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ బృందంలో ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా ఛైర్మన్ మరియు టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు నశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికంట శేఖర్, టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాయిని గంగారాం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ ఉన్నారు. వీరితో పాటు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పెద్దొల్ల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మచకూరి సతీష్ కుమార్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# దివ్యాంగుల సంరక్షకత్వ ధ్రువీకరణకు కమిటీ ఏర్పాటు
## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి




వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మానసిక, బహుళ వైకల్యం, బుద్ధి మాంద్యం దివ్యాంగుల తలిదండ్రులు, సంరక్షకులకు సంరక్షకత్వం ధృవీకరణ పత్రం జారీ చేసేందుకు వనపర్తి జిల్లాలో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన (5) మంది సభ్యులతో కూడిన కమిటీని ప్రకటించారు. జాతీయ ట్రస్టు చట్టం 1999 ప్రకారం మానసిక, బహుళ వైకల్యం, బుద్ధి మాంద్యం వంటి దివ్యాంగుల సంరక్షణ కొరకు అధికారికంగా సంరక్షకత్వం ధృవీకరణ పత్రాన్ని అధికారికంగా జారీ చేసేందుకు ఈ చట్టం అవకాశం కల్పించిందన్నారు. బుద్ధి మాంద్యం, బహుళ వైకల్యం ఉన్న దివ్యాంగులు కొందరు 18 సంవత్సరాల వయసు దాటిన తర్వాత కూడా వారు స్వయం నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉండదని అలాంటప్పుడు సదరు వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంటు, లావాదేవీలు లేదా న్యాయాత్మక నిర్ణయాలు తీసుకోవడం లో వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల జోక్యం అవసరం ఉంటుందన్నారు. కానీ దివ్యాంగుడికి 18 సంవత్సరాల వయస్సు దాటినందున వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నిర్ణయాలు లేదా అధికారాలు చట్ట ప్రకారం చెల్లవు. అందువల్ల అలాంటి తల్లిదండ్రులు, సంరక్షకులు జిల్లా కమిటీకి సంరక్షకత్వం ధృవీకరణ పత్రాన్ని పొందటానికి దరఖాస్తు చేసుకుంటే కమిటీ ద్వారా అన్ని పరిశీలించి సంరక్షకత్వం ధృవీకరణ పత్రం జారీ చేస్తుందని తెలిపారు. ఈ సంరక్షకత్వం ధృవీకరణ పత్రం పొందిన వారు మాత్రమే అధికారికంగా సంబంధిత దివ్యాంగుల నిర్ణయాధికారాలను పొందుతారని తెలియజేశారు. ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో సంరక్షకత్వం ధృవీకరణ కొరకు (3) దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి సంరక్షకత్వం ధృవీకరణ పత్రాన్ని జారీ చేయడం జరుగుతుందన్నారు.

ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షులు గాను, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మెంబర్ కన్వీనర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఒక దివ్యాంగురాలు ఎ. లక్ష్మీ బాయి, ఇకో క్లబ్ బ్రహ్మ ఇన్స్టిట్యూట్ ఫర్ మెంటల్లీ హ్యాండిక్యాప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చంద్ర శేఖర గన్నోజి కమిటీ సభ్యులు గా ( 3) సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహిస్తారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి
## –జిల్లా కలెక్టర్ హరిత




కాగజ్ నగర్/ఆసిఫాబాద్ ప్రతినిధి(విజన్ ఆంధ్ర): విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా పేరును నిలబెట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్న అశ్విత జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అష్పాక్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదన్నారు. సరైన శిక్షణ అందిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారని అన్నారు. గిరిజన క్రీడాకారులు చాలా చురుకుగా ఉంటారని శిక్షకులు వారికి సరైన శిక్షణను అందించాలన్నారు. ఈ సంవత్సరం హైదరాబాదులోని హాకిం పేట క్రీడా పాఠశాలలో జిల్లా నుండి ఎక్కువమంది ప్రవేశాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మేమొంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి మడావి శేఖు, పిజికల్ డైరెక్టర్లు, క్రీడా కారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆహార కేంద్రాల్లో తనిఖీలు పెంచాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 30 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని హోటల్స్, రెస్టారెంట్స్, తదితర ఆహార కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఆహార పదార్థాలు మంచిగా ఉన్నాయో, లేదో తరచూ తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామస్థాయిలో ఉండే హోటల్స్ సైతం సంబంధిత గ్రామపంచాయతీ, ఫుడ్ సేఫ్టీ విభాగం నుంచి హోటల్స్ నిర్వహించేందుకు అనుమతులు తీసుకోవడం, రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి చేయాలన్నారు. జిల్లాలోని హోటల్స్ లో ఆహారాన్ని తయారు చేసేందుకు వినియోగించే నూనెలు, ఇతర సరుకులు నాణ్యతతో ఉన్నాయో లేదో సంబంధిత అధికారులు తరచు పరిశీలించాలన్నారు. ఆహార కేంద్రాల వంట గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. అక్కడ వినియోగించే పాత్రలు, నీళ్లు శుభ్రంగా లేకుంటే ఆహారం కల్తీ అయ్యే ప్రమాదం ఉన్నందున సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వంట చేసే మాస్టర్లు, ఇతర సిబ్బంది నిబంధనల ప్రకారం జాగ్రత్తలు పాటిస్తూ శుచి, శుభ్రతతో వంటలు చేసేలా



ఆదేశించాలన్నారు. ఒక నెలలో హోటల్స్ నుంచి సేకరించిన ఆహార పదార్థాల శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించి రిపోర్టును ఎప్పటికప్పుడు తమకు పంపించాలన్నారు. హోటల్ యజమానులు నిబంధనల ప్రకారం ఆయా ఆహార కేంద్రాలను నిర్వహించాలని, కల్తీ ఆహార పదార్థాలను విక్రయించే యాజమాన్యాలపై కేసులు బుక్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహణ

**Say no to drugs , yes to life అనే నినాదం తో యువత ముందుకు వెళ్ళాలి**
**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి . సాయి చైతన్య**



నిజామాబాద్ మార్చ్30 ( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 2కే రన్ కార్యక్రమం ఆదివారంనిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమాన్ని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ చౌరస్తా వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా , నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, హాజరై జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యువత సన్మార్గంలో నడవాలి చెడు అలవాట్లకు దూరముగా ఉండాలి , డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అనే సందేశం ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ , యువతే దేశానికి భవిష్యత్తు. మీలో ఉన్న శక్తి , సామర్థ్యాన్ని సరైన దారిలో వినియోగిస్తే మీరు మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం క్రీడలు, వ్యాయామం చాలా అవసరం. అలాంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలి. ఇటీవల కాలంలో యువతలో చెడు అలవాట్లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరం. ఒకసారి ఆ అలవాట్లలో పడితే బయటపడటం చాలా కష్టం. కాబట్టి మీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంచి మార్గాన్ని ఎంచుకోండి. మరియు మన దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది కావున యువకులు మరియు విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనై డ్రగ్స్ బారిన పడకూడదని సూచించడం జరిగింది. ఈ సమాజంలో ఎవరైనా డ్రగ్స్ గాని, గంజాయి గాని అమ్మిన మరియు సేవించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే 1908 నెంబర్ లేదా 100 కు కాల్ చేయాలని సూచించడం జరిగింది. డ్రగ్ ఫ్రీ సొసైటీగా తీసుకురావాలని, మరియు దీనికి ప్రజల సహకారం యువత సహకారం మీడియా సహకారం ఉండాలని కోరడం జరిగింది. ప్రతీ ఒక్కరితో Say no to drugs, Yes to life అని సూచించడం జరిగింది. తల్లిదండ్రులు, గురువులు చెప్పే మంచి మాటలు వినండి. సమాజానికి ఉపయోగపడే పనులు చేయండి. మీరు సన్మార్గంలో నడిస్తే మీ కుటుంబానికి, సమాజానికి గర్వకారణం అవుతారు. ఈ 2ఖ రన్ కార్యక్రమం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంచడం మాత్రమే కాకుండా, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఒక బలమైన సందేశాన్ని నిజామాబాద్ పోలీస్ శాఖ అందిస్తున్నదని ,అందరూ ఈ సందేశాన్ని జీవితంలో ఆచరించాలి. ఇలాంటి సందేశం ద్వారా యువతలో సానుకూల మార్పు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు డాన్సులు మరియు నాటకాల రూపంలో గంజాయి యొక్క పర్యావసనాలని, ప్రజలకు చూపించడం జరిగింది.తర్వాత 2కే రన్ని పోలీస్ కమీషనర్ జెండా ఊపి ప్రారంభి ంచడం జరిగింది. ఈ 2 కె రన్ బై పాస్ చౌరస్తా నుండి ఐ.డి.ఓ.సి కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ 2కె రన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ కమీషనర్ చేతులమీదుగా వారికి, బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి , నిజామాబాదు ఏసీపీ ప్రకాష్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, నిజామాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎస్సైలు ఎండి షరీఫ్ , ఆనంద్ సాగర్ , పోలీస్ స్టేషన్ సిబ్బందిగిరిరాజు కాలేజీ , సీఎస్ఐ కాలేజీ , వివేకానంద హై స్కూల్ , ప్రభుత్వ డైట్ కాలేజీ , ఎస్సీ హాస్టల్ , డిఎస్ టెక్నాలజీ మొదలగు కాలేజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పౌర హక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత
## మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్
## పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, కౌన్సిలర్ల

వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని, పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ కర్రెమ్మ గుడి అంబేద్కర్ భవనంలో నిర్వహించిన 'పౌర హక్కుల దినోత్సవం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ౹ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. కుల, మత వివక్షలకు తావులేకుండా ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని కోరారు. ముఖ్యంగా అణగారిన వర్గాల పట్ల సానుభూతితో వ్యవహరించాలని, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ౹ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, స్థానిక ఎస్సై దివ్య, వైస్ చైర్మన్




సుమిత్ర ఎల్లారెడ్డి,వార్డ్ కౌన్సిలర్ కర్ణశ్రీ సాయినాథ్ మరియు పోలీసు,రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 30 (విజన్ ఆంధ్ర): జిల్లాలో ఎండ తీవ్రతలు 40 డిగ్రీలు ఉన్నందున వడదెబ్బకు గురి కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎండల తీవ్రతపై వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ కూడా ఏ ఒక్కరు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా మండలాలలోని అన్ని ఎంపీడీవోలు, తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులు అంగన్వాడి చిన్నారులకు వడదెబ్బ తగలకుండా అన్ని జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని, పాఠశాల విద్యార్థులకు ఇప్పటికే సగం రోజు పాఠశాలలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వసతిగృహాలలో ఉండే విద్యార్థులు ఎండ పూట బయటకు వెళ్లకుండా ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. జిల్లా అధికారులు కూడా వడదెబ్బకు గురి కాకుండా టోపీలను వినియోగించాలని, తరచుగా నీరు సేవించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కూడా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు నిర్వహించాలని అన్నారు. వైద్యాధికారులు అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు పంపిణి చేయాలన్నారు. పక్షులు, పశువులకు కూడా నీటిని అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. తరచుగా తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలపై ఏప్రిల్ రెండవ తేదీ నుండి నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజలకు అవగాహన కలిగించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ముద్రించిన గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, ఆర్డిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 106 ఫిర్యాదులు



నిజామాబాద్, మార్చి 30 (విజన్ ఆంధ్ర ): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏ.సీ.పీ మస్తాన్ అలీలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

### -జిల్లా కలెక్టర్: హరిత



కాగజ్ నగర్ /ఆసిఫాబాద్ ప్రతినిధి(విజన్ ఆంధ్ర ): ఏప్రిల్ 2న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిశీచే గ్రామ సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి అదనప కలెక్టర్ ఏం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభలలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామ సభలో వచ్చే వివిధ సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామ సభలో అవసరమైన షామియని, త్రాగు నీరు, అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- అధికారులకు ఆదేశం.. మెనూ**
**- తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టీకరణ**




వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతి నిధి ):వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నిబంధనల ప్రకారం మెనూ అనుసరించి నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఈనాడు పత్రికలో ప్రచురితమైన మెనూ ..మేం పెట్టిందే తిను అనే శీర్షిక పై వచ్చిన ప్రతికూల వార్త పై కలెక్టర్ స్పందించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టని సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎ. ఒ ను ఆదేశించారు. సంక్షేమ శాఖల అధికారులు హాస్టళ్లు, సంక్షేమ విద్యాలయాలను సందర్శించి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాల పై ఆరా తీయాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టని సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో హాస్టళ్లు, సంక్షేమ విద్యాలయాలను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.

# గ్రామాల్లో - ఐస్ క్రీమ్ ' నిషేధ విప్లవం




నిర్మల్. మార్చ్ 30. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లాలోని గ్రామాల్లో గత రెండు రోజులుగా ఐస్ క్రీముల్లో గంజాయి, డ్రగ్స్ కలిపి అమ్ముతున్నారని వదంతులు వ్యాపించడంతో పిల్లల ఆరోగ్యరిత్యా లక్ష్మణచంద మండలంలోని రాచాపూర్, మల్లాపూర్, మాచాపూర్, పీచర తదితర గ్రామాల్లోని సర్పంచ్ ల ఆధ్వర్యంలోని పాలకవర్గాలు ఐస్ క్రీమ్ బండ్లను నిషేదిస్తూ ఒకరి తర్వాత ఒకరు తీర్మాణాలు చేయడంతో ఐస్ క్రీమ్ వ్యాపారుల జీవనోపాది ప్రశ్నర్ధకంగా మారింది.

# గ్రామ/వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 02వ తేదీన గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్న గ్రామ సభలు, మున్సిపాలిటీలలో నిర్వహించనున్న వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి అనంతరం అధికారులకు పలు అంశాలపై కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ముందస్తుగానే గ్రామ/వార్డు సభల వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 7.30 నుండి 10.30 గంటల లోపు సభలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారులతో వారి అనుభవాలను తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా గ్రామ/వార్డు సభల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఇదిలాఉండగా, పదవ తరగతి పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లకు కలెక్టర్ సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సాఫీగా జరిగేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నిర్మల్ జిల్లా, మార్చి 30,(విజన్ ఆంధ్రా); ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్: హరిత



కాగజ్ నగర్/ఆసిఫాబాద్ ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో వచ్చే ధరఖాస్తులను క్షేత స్థాయిలో పరిశీలన చేసి సత్వరమే పరిష్కారమయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వివిధ సమస్యలపై వచ్చే ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని, పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అర్జీలు స్వీకరించారు. తిర్యాని మండలం ఎదులపాడ్ గ్రామ సర్పంచ్ మడావి పార్వతి, తమ గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న అరటి పల్లి గ్రామంలో అంగన్వాడి భవనం నిర్మాణం చేపట్టాలని ధరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన గడిగోపుల మాన్విత్ తన తండ్రి ఉద్యోగం చేస్తూ మరణించినందున తనను కారణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించుట గురించి ధరఖాస్తు చేసుకున్నారు కౌటాల మండలం బాదం పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సంస్కృతి, తాను కాన్పూర్ ఐ.ఐ.టీ లో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నందున లాప్టాప్ మంజూరు చేయుటకు ధరఖాస్తు చేశారు రెబ్బెన మండలం తక్కల పల్లి గ్రామానికి చెందిన టేకం బుజంగ్ రావు తనకు జారీ చేసిన భూమి పట్టా బుక్కులో 1 ఎకరం భూమి తక్కువగా నమోదైనందున సవరణ గురించి ధరఖాస్తు చేశారు .ఈ ప్రజావాణిలో అధికారులు, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను పండగలా నిర్వహించాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**-అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం..**
**-'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'పై సమీక్ష**






వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పండగ వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, వార్డు, మున్సిపల్ సభల నిర్వహణ పై సోమవారం ఉదయం ప్రజావాణి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఏర్పాట్లు, సభ నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. గ్రామ సభ నిర్వహణ పై సోమవారమే నోటీసు సిద్ధం చేసి గ్రామ పంచాయతీలో పెట్టడం, పంపించడం, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పంపించడం జరగాలని, అదేవిధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, జరిగిన అభివృద్ధి పనులు ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఈమేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా రెండు రోజులు టామ్ టామ్ చేయించాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ఉంటుందని, టి.వి. ద్వారా ప్రజలు తిలకించే విధంగా ఒక టి.వి సైతం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సభ నిర్వహణ ముందస్తు ఏర్పాట్ల పై మంగళవారం ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు ముందస్తు సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్.ఖీమ్యా నాయక్ వివరించారు. జడ్పీ సి. ఈ. ఒ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, ప్రత్యక్షంగా సమావేశంలో పాల్గొనగా, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.


# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నిర్మల్ జిల్లా, మార్చి 30,(విజన్ ఆంధ్రా); ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు




సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - జిల్లా కలెక్టర్ హరిత




కాగజ్ నగర్/ఆసిఫాబాద్ ప్రతినిధి(విజన్ ఆంధ్ర): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా పేరును నిలబెట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్న అశ్విత జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అష్పాక్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదన్నారు. సరైన శిక్షణ అందిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారని అన్నారు. గిరిజన క్రీడాకారులు చాలా చురుకుగా ఉంటారని శిక్షకులు వారికి సరైన శిక్షణను అందించాలన్నారు. ఈ సంవత్సరం హైదరాబాదులోని హాకింపేట క్రీడా పాఠశాలలో జిల్లా నుండి ఎక్కువమంది ప్రవేశాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మేమొంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి మడావి శేఖు, పిజికల్ డైరెక్టర్లు, క్రీడా కారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్యతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

### - జిల్లా కలెక్టర్: హరిత




కాగజ్ నగర్ /ఆసిఫాబాద్ ప్రతినిధి(విజన్ ఆంధ్ర ): ఏప్రిల్ 2న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిశీచే గ్రామ సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి అదనప కలెక్టర్ ఏం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభలలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామ సభలో వచ్చే వివిధ సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామ సభలో అవసరమైన షామియని, త్రాగు నీరు, అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 30,(విజన్ ఆంధ్ర ): ప్రజావాణి కు 168 దరఖాస్తులు వచ్చాయని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆదేశించారు. నేడు జరిగిన ప్రజావాణి లో వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తు దారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకున్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

## ఫిర్యాదులు పరిష్కరించని అధికారులకు మెమోలు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 30 ( విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 81 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ఆయా శాఖల వారీగా సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున అర్జీలు రావడమే కాక మామూలు రోజుల్లోనూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని అవే సమస్యలపై తన వద్దకు వస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే చిన్న చిన్న సమస్యలను కూడా సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించకుండా అపరిష్కృతంగా ఉంచడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూ, పురపాలక శాఖలలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించకపోవడానికి కారణమేంటని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రతి బుధవారం ఆయా శాఖల జిల్లా అధికారులు తమ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ చాలా మంది పాటించడం లేదని మండిపడ్డారు. ప్రజావాణి అర్జీలు అధిక సంఖ్యలో పెండింగ్ లో ఉంచిన అధికారులకు మెమోలు జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ స్తూపం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి

### జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి

### లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం బ్యూరో , మార్చి 30 (విజన్ ఆంధ్రా ): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచింది. శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3–4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్–భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోంది.

సదుపాయాల కల్పన అవసరం

ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.

జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలి

పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

# అవార్డులు అధికారుల కృషికి కొలమానం

### రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నిర్మల్ జిల్లా , మార్చి 30,(విజన్ ఆంధ్రా); ఇటీవలే నిర్మల్ జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించినందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు లభించడం ఎంతో గర్వకారణం అని మంత్రి ప్రశంసించారు. పొనికివనం, ఏర్పాటు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు అధికారులను మెచ్చుకున్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తూ, మార్గ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రికి, మంత్రి జూపల్లి, సీతక్క, దామోదర రాజనరసింహ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ఉన్నారు.

# గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు...

### రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక...





శేరిలింగంపల్లి. మార్చి 30 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ గౌడ్, కొమరగౌని వెంకటేష్ గౌడ్, పుట్ట వినయ కుమార్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గఫూర్, పవన్ గౌడ్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధమని, ఒలంపిక్స్ లోను ప్రాధాన్యతను సంతరించుకున్న అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చుమొల్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు సంకెళ్లు వేస్తున్నారు

### శ్రావణ కుమార్




ఖమ్మం మార్చ్ 30 (విజన్ ఆంధ్ర): ఖమ్మం తపాలా ప్రధానకార్యాలయం నందు ఏలూరి శ్రీనివాస రావు, వై. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ద్వవై వార్షిక మహాసభ లో ఎన్ ఎఫ్ పి ఈ రాష్ట్ర కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించక పోగా పనిభారాన్ని మోపుతూ, సంక్షేమ పథకాలు అమలుచేయకుండా మీనమేషాలు లెక్కబేడుతుందని ప్రశ్నించే గొంతులకు సంకెళ్లతో బంది స్తున్నారని పేర్కొన్నారు. సభను ప్రారంభిస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం, రాష్ట్ర మాజీ అధ్యక్షులు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న ఉద్యోగులపై నిరంకుశంగా, నిర్దాక్ష న్యంగా వ్యవహారిస్తుంది ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నత స్థాయి న్యాయస్థాన తీర్పులను అమలు చేయడం లేదు ఇది ఉద్యోగులను తీవ్ర నిరాషకు గురిచేస్తోందని అందుకే హక్కుల సాధించ బడాలంటే ఉద్యమాలు, పోరాటాలు అనివార్యమని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో రాష్ట్ర నాయకులు మహేందర్, మధుసూధన్ రావు, ఎస్ వి రావు, మాజీ నాయకులు రామశాస్త్రి, నాగేశ్వర్ రావు, గ్రామీణ తపాలా రాష్ట్ర కార్యదర్శి జయరాజు, ఖాజామోహినుద్దీన్, మోలాలి, రాజ్యాలక్ష్మి, సు బెదాబేగం, మాట్లాడి పనిగంటల కన్నా ఎక్కువ సమయం చేయడం జరుగుతుందని వాపోయారు. జిల్లా సూపరిండేశీట్ వి వీరభద్ర స్వామి, పోస్టుమాస్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమపరిధిలో గల పరిష్కా రమయ్యే సమస్యలు తీర్చడానికి ఎప్పుడు మీకు మేము సిద్ధంగా వున్నామన్నారు. పోస్టుమెన్ సంఘానికి అధ్యక్షులు గా వై సత్యనారాయణ, కార్యదర్శి పెరుగు నాగేశ్వరరావు, క్లాస్ 3 యూనియన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, కార్యదర్శి బందేల నాగరాజు కోశాధికారి బి రవీందర్ లను సభ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# మీనవోలులో మాస్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



ఖమ్మం,మార్చి 30 (విజన్ఆంధ్ర ): జిల్లాలోని మధిర నియోజకవర్గం పరిధిలో గల ఎర్రుపాలెం మండలం లోని మీనవోలు గ్రామంలో ఏప్రిల్ 5 నుంచి స్థానిక పిల్లిబోస్ గ్రౌండ్ లో ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్రీయ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో ముస్లి ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్. ముజాహిద్ ఇషాతీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ సాహెబ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఈ టోర్నమెంట్ లో హాజరు కావాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించేందుకు గాను ఎంట్రీలు పంపవలసిన ఆఖరి తేదీ ఏప్రిల్ 3 కాగా అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించి నమోదు చేసుకోవాలని వారు సూచించారు. టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమానంగా రూ.75 వేలు, రన్నరప్ కు రూ.50 వేలు ఇవ్వడంతో పాటు సెమీ ఫైనల్ కు చేరుకునే ప్రతీ జట్టుకు రూ.10వేలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ (మీనవోలు) స్థల దాత పిల్లిబోస్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటిస్తూ.. రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి నిబంధనల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 991294641, 9063531748, 9010828776, 7995945346 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో" ఘనంగా "శ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి" వేడుకలు






హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ): యువత పక్కదారి పట్టకుండా మన సనాతన సంస్కృతి, సంప్రదాయ, ఆచార వ్యవహారాలను పెంపొందించుకొంటూ వీరశైవ లింగాయత్ సమాజాన్ని విలువలతో ముందుకు నడిపిస్తూ భావితరాలకు అందజేయాలని అలాగే, వీరశైవ లింగాయత్ లు ఎల్లప్పుడూ తమ ఇష్ట దైవమైన శివ లింగాన్ని మెడలోనే వేసుకోవాలని, అ లింగమే తమను ఎల్లప్పుడూ కాపాడుతుందని, అలాగే తమ హక్కులను సాధించుకోవడం కోసం రాజకీయాలలో వీరశైవ లింగాయత్ సమాజ వ్యక్తులు పోటీ చేసి గెలవాలని, ఆ దిశగా ముందుకు నడవాలని, ఎదగాలని వక్తలు అభిప్రాయపడ్డారు. వీరశైవ లింగాయత్ సమాజ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆది జగద్గురువు శ్రీ రేణుకాచార్య జయంతి, సందర్భంగా భక్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆదివారంనాడు ౮ 14-4-238, గోస్వామి మండల్ భవన్, ఘోడేకి ఖబర్, హైదరాబాద్ లోని కమ్యూనిటీ హాల్ లో వీరశైవ లింగాయత్ సమాజ్ నగర అధ్యక్షుడు, సామాజికవేత్త, ప్రముఖ వ్యాపారవేత్త సంజయ్ నేతృత్వంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించిన "శ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి" కార్యక్రమంలో మొదట మధురంగా శివనామ స్మరణ భజన,ఓం నమః శివాయ నాదంతో శ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి వేడుకలు, అనంతరం వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం, ప్రసంగాలు అనంతరం విచ్చేసిన అందరికీ మహాప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అతితులుగా జగదేవ్ హిరేమత్ రాష్ట్ర వీరశర్వ ధర్మ ప్రచార సంఘం అధ్యక్షుడు, కె. దిగంబర్ అన్నా వీరశైవ సమాజం నిజామాబాద్, అధ్యక్షుడు, రాజ శేఖర్ అడ్వకేట్ హైదరాబాద్, ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ దినేష్ పాటిల్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఈశ్వర్‌ప్రసాద్ ఆలూరే, ముక్త శ్రీశైలం వీరశర్వ సమాజ్ మహబూబ్ నగర్ అధ్యక్షుడు, సిద్దేశ్వర్ సులుగంటి గౌరవాధ్యక్షులు, వీరశైవ లింగాయత్ సమాజ్ సంగారెడ్డి జిల్లా, సి.నీలప్ప జిల్లా అధ్యక్షుడు వీరశైవ సమాజం జోగులాంబ గద్వాల్, షేర్బయ్య జిల్లా అధ్యక్షుడు వీరశైవ సమాజం సిద్దిపేట, కె. శ్రీకాంత్ మామ, శివకాంత స్వామి హైదరాబాద్, ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ రాచప్ప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ వి ఎల్ ఎల్ బి ఎస్ శివకుమార్ క్రమశిక్షణా కమిటీ, బస్వా చరణ్, వీరశైవ సమాజ్ మీర్పేల్ అధ్యక్షుడు ఎం. శివకుమార్, రేవణ్ణయ్య స్వామి, ఎం. శ్రీశైలం,ఎం. నరేష్ స్వామి, సోమనాథ్ స్వామి, ఎం. బాబు రావు, ఇంకా ఎందరో వీర శైవ లింగాయత్ ప్రముఖులు పాల్గొని జయప్రదం చేశారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో సిపిఆర్ పై శిక్షణ

### మెడికవర్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం




కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 30 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, మెడికవర్ ఆస్పత్రికి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ లావణ్య, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సంతోష్, హాజరయ్యారు. సోమవారం కరీంనగర్ జిల్లా కమిషనరేట్‌లో సిపిఆర్ పై పోలీసులకు, రాపిడో నిర్వహకులకు శిక్షణ అందించారు. ఎవరైనా హార్ట్ ఎటాక్ గురైతే అత్యవసర పరిస్థితిలో సిపిఆర్ ఎలా చేయాలనే ఆందోళన ఉంటుందని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఉండేందుకే ఈ సిపిఆర్ శిక్షణ ఇస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. సిపిఆర్ నేర్చుకోవడం వల్ల ఒక మనిషిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఆర్ పై అవగాహన ఉంటే కార్డియాక్ అరెస్ట్ కు గురైన వ్యక్తిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాణాపాయం నుండి కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులు, వారి కుటుంబాలకు, రాపిడో నిర్వాహకులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేశారు.

# కంటి పరీక్షల వైద్య శిబిరం విజయవంతం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 30 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ సబ్ డివిజన్ పరిధిలో ఈరోజు ఏసిపి పి. నరసింహారావు ఆధ్వర్యంలో కంటి పరీక్షల వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డిసిపి ధార కవిత ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది వివిధ రకాల వాహనాల డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లకు అవసరమైన వారికి కంటి అద్దాలు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి ధార కవిత మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమా లను పాటించాలని, ముఖ్యంగా డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రహదారి భద్రతలో డ్రైవర్ల కంటి చూపు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. వీరందరితో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తామని వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమంలో సుబేదారి, హనుమకొండ, కేయూ ప్రాంతాలకు చెందిన ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో గ్రామసభ నిర్వహణకు ఏర్పాటు చేయండి : జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 మార్చి : సిద్దిపేటజిల్లాకేంద్రంలోకేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన జిల్లా వ్యాప్తంగాగ్రామసభల నిర్వహణకు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి ముందుజిల్లాఅధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన గ్రామసభ కార్యక్రమం నిర్వహించి అన్నిశాఖలకుసంబంధించిన పథకాల అమలు పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలతోపంచుకోవడంజరుగుతుంది కాబట్టి అన్ని శాఖలు పూర్తి వివరాలను గ్రామాల వారీగా సిద్ధం చేసి ఆయా మండలాల ఎంపీడీవోలకుపంపించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్, సన్నబడ్లకు బోనస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అన్ని పథకాల వివరాలను అందించడంతోపాటు లబ్ధిదారులచే సభలలో మాట్లాడించాలని అన్నారు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ప్రైమరీ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం , ఇంటర్మీడియట్విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ ఇంటర్మీడియట్విద్యార్థులకు వాహనాల పంపిణీ తదితర కార్యక్రమాల గురించికూడాచర్చించేందుకు అవసరమైనసమాచారం సేకరించాలని అన్నారు. అదేవిధంగా 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ మాసంలో నిర్వహించనున్న ఆరోగ్యం, రహదారి భద్రత, పిల్లల భద్రత మాదకద్రవ్యాలకు నో.. కార్యక్రమాలను కూడా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివీ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ సూర్య శిల్ప



శాలిగౌరారం, మార్చి 30,(విజన్ ఆంధ్ర): మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్ పివీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని శాలిగౌరారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పివీ వ్యాక్సిన్ ను ఎంపీడీవో జ్యోతి లక్ష్మితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కలిసి సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య శిల్ప మాట్లాడుతూ... ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చయ్యే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందించడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని సూచించారు. 14,15 ఏళ్ల బాలికలు తప్పకుండా ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శ్వేత, పిహెచ్ఎన్ రాములమ్మ, భాస్కర్, సుమతి, పద్మావతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. సోమవారం మహబూబ్ నగర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటించారు.గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ పై మల్టీ పర్పస్ వర్కర్ లతో మాట్లాడి పంచాయతీ కార్యదర్శికి ఆయన సూచనలు చేశారు.నర్సరీని పరిశీలించారు. నర్సరీ నిర్వహణపై సూచనలు చేశారు

## ఏఎస్‌బిఎల్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



హైదరాబాద్, మార్చి 30 (విజన్ ఆంధ్ర) : శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆర్‌టిసి ఎక్స్ రోడ్స్ వద్ద ఏఎస్‌బిఎల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినట్లు ఏఎస్‌బిఎల్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి(సీఈఓ) అజితేష్ కొరుపోలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కోటికి పైగా రామ నామాలను వ్రాసే రికార్డు ప్రయత్నం శ్రీరామునిపై ప్రజలకు ఉన్న ప్రేమ, విశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ఈ వేడుకలలో భాగంగా నృత్య ప్రియ కూచిపూడి ప్రదర్శన శాస్త్రీయ సౌందర్యాన్ని అందించిందని తెలిపారు. రామచారి విద్యార్థుల ప్రదర్శనలు మరింత ఆకర్షణను, సాంస్కృతిక వైభవాన్ని జోడించాయన్నారు. భజనలు, రామాయణ నాటిక, గాయని సునీత హృద్యమైన గీతాలాపనలు ఉత్సాహాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లాయని చెప్పారు. సంప్రదాయ వేడుకలను ఇలా సమిష్టిగా జరుపుకోవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా సునీత గానం నిలిచిందని అన్నారు. ప్రముఖులు సుమ కనకాల, ఐశ్వర్య రాజేష్, లాస్య మంజునాథ్, గాలి మహేశ్వరి, నీలి మేఘాలలో, శివ జ్యోతి, హిమజ మల్లారెడ్డి, విష్ణుప్రియ, పూజా వేగేశ్న, నిఖిల్ విజయేంద్ర సింహ, అలేఖ్య, హారిక హాజరైనట్లు తెలిపారు.

## పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో మార్చి 30 (విజన్ ఆంధ్ర): పండుగ వాతావరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల ప్రత్యేక అధికారులు కూడా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులందరు గ్రామ సభల్లో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత 2.5 సంవత్సరాల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభలో ప్రజల ముందు వినిపించాలని అన్నారు. పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరగాలని, దానికి అనుగుణంగా ఎల్.ఈ.డి. స్క్రీన్, సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గీతంతో గ్రామ సభ ప్రారంభం అవుతుందని, అనంతరం సీఎం సందేశం, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలియజేయడం, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధుల సందేశంతో కార్యక్రమం ఉండాలని తెలిపారు.

## కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేపట్టిన కాకర్ల నారాయణమ్మ



నారాయణపేట ప్రతినిధి మార్చి 30 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలోని నారాయణపేట మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ వార్డు, మూడో వార్డుకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ భరత్ ,కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ప్రమాణ స్వీకారం చేపట్టారు పట్టణంలోని మూడవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం సందర్భంగా ఆమె సోమవారం మున్సిపల్ కార్యాలయానికి హాజరు కాగా అధికారులు కాకర్ల నారాయణమ్మ చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు అంతేకాకుండా వార్డులలో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పరిష్కరించాలని ఆమె మున్సిపల్ చైర్మన్ కు మున్సిపల్ అధికారులకు విన్నవించారు దీంతో మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు

## దరఖాస్తు పర్యవేక్షణలో లోపం జరిగితే కఠిన చర్యలు

**ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి జిల్లా మార్చి 30 (విజన్ ఆంధ్ర): ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు 3ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు.దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 186 ఫిర్యాదులు - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 30 ( విజన్ ఆంధ్ర ) : పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి 186 పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారులదే బాధ్యత అని,ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో తెలిపిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్‌డీఏ, విద్యుత్ శాఖ, భూసమస్యలు , భూ సేకరణ విభాగాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.వఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్-అదాలత్‌లో 353 కేసుల రాజీ

### రాజి మార్గమే రాజా మార్గం. ఎస్పీ సిరి శెట్టి సంకీర్త ఐఏఎస్



భూపాలపల్లి జిల్లా మార్చి 30 (విజన్ ఆంధ్ర): జాతీయ మెగా లోక్–అదాలత్ కార్యక్రమంలో భాగంగా, భూపాలపల్లి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ పడదగిన కేసులను పరిష్కరించడం జరిగింది. కేసుల వివరాలు: 1) ఐపీసీ & దీపీా కేసులు 232,2) సైబర్ క్రైమ్ కేసులు 24,3) డీడీ & ఎంవీ యాక్ట్ కేసులు 96,4) ఈ–పెట్టి కేసులు – 01..మొత్తం 353 కేసులు,ఈ కేసుల్లో ఇరు వర్గాలను సమన్వయం చేసి రాజీ కుదిర్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరిగింది. ముఖ్యంగా, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం చేయడం లోక్–అదాలత్ ముఖ్య ఫలితంగా నిలిచింది. 24 సైబర్ క్రైమ్ కేసుల్లో రూ. 1,61,441/– మొత్తాన్ని బాధితుల ఖాతాల్లో జమ చేయుటకు సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపడం జరిగింది. ఇది బాధితులకు గొప్ప ఉపశమనంగా మారింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్–అదాలత్ అనేది క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునే అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు. చిన్న చిన్న గొడవలు, వివాదాలు కోర్టుల్లో సంవత్సరాల పాటు కొనసాగకుండా, ఇరు వర్గాలు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. “రాజీ మార్గమే రాజమార్గం” అనే భావన ప్రతి ఒక్కరికి ఉండాలని సూచించారు. ఈ లోక్–అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్ మరియు ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.లోక్–అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి, సామరస్యాలను నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మార్చి 31(విజన్ ఆంధ్ర): ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 (విజన్ ఆంధ్ర): జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ద్వారా సబ్సిడీపై ఎలక్ట్రికల్ వాహనాలు (టూ వీలర్, ఆటో రిక్షా),పాడి పశు వులు,సోలార్ యూనిట్ అందించేందుకు ఏప్రిల్ 8 లోగా దరఖాస్తులు చేసుకోండని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. జిల్లా లోని షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, మహబూబ్ నగర్ జిల్లా “ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025–26“ క్రింద రూ.1.00 లక్ష రూపాయల వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు (90% సబ్సిడీ), రూ.3.00 లక్షల విలువ గల త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు (70% సబ్సిడీ) మరియు రూ.3.00 నుండి రూ.7.00 లక్షల (రూ.5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ, పశు సంవర్ధక యూనిట్లకై ఆన్లైన్ పోర్టల్ లో https:// tgobmmsnew.cgg.gov.in ద్వారా ఏప్రిల్ 8 వ తేదీ లోగా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఒక ప్రకటన లో తెలిపారు. టూ వీలర్,ఆటో రిక్షాల యూనిట్లకు అభ్యర్థుల వయస్సు 21–50 సం,,లు కలిగి ఉండాలని, ఉపాధి హామీ పథకాలకు, భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాలు,21–60 సం,,లు కల అభ్యర్థులు కలిగి ఉండాలని,పశు సంవర్ధక యూనిట్లకు భూమి కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థి సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ/ మున్సిపాలిటీ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదని, మీ–సేవ నుండి పొందిన కులం, ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ మరియు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (FSC Card), డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన (BPL) కల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనగలరని ఆమె ఈ ప్రకటన లో తెలిపారు.ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత పత్రాలు ఎస్.సి.కార్పోరేషన్ కార్యాలయం, మహబూబ్ నగర్ జిల్లా, రూమ్ నెం.105, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము, కలెక్టరేటు (IDOC)నందు (2) జిరాక్స్ కాపీలు సమర్పించగలరని, ఇతర వివరములకు 9849905996 నందు సంప్రదించవలసినదిగా కలెక్టర్ ఈ ప్రకటన లో పేర్కొన్నారు

## కెటిపిపి ప్రధాన గేటు ముందు 4న ధర్నా విజయవంతం చేయాలి

### వాల్ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ



భూపాలపల్లి జిల్లా మార్చి 30 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈ రోజు ఖుర్రా చెల్పూర్ ప్రధాన గేటు ముందు 4వ తారీకు చేపట్టాబోయే ధర్నా కార్యక్రమా వాలుపోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జెనుకో చైర్మన్ జక్కుల రమేష్ హాజరై ఆర్టిజన్ కార్మికుల విద్య హర్హతను బట్టి కన్వర్శన్,ూరాజుదీ రూల్స్ మరియు మిగిలిన కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్‌లు గా గుర్తించాలి అని డిమాండ్ చేయడం జరిగింది పై డిమాండ్స్‌ను తక్షణమే ప్రభుత్వం మరియు యాజమాన్యం గుర్తించని యెడల 8వ తారీకు నుండి నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని తెలియచేయండి జరిగినది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ చిలువేరు మల్లయ్య, కో చైర్మన్ మామిండ్ల నాగరాజు,కో కన్వీనర్ రెడ్డి ప్రణయ్ KTPP జేఏసీ చైర్మన్ నరదాసు కృష్ణ, కన్వీనర్ ఇనుగాలా కుమార్ కో చైర్మన్ ఓనపకాల సంపత్ కుమార్ కో చైర్మన్ శిరీష్ కుమార్ వైస్ చైర్మన్ కే నాగరాజు జాయింట్ సెక్రటరీ ఓ మహేష్, యం అనిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, ఏ శ్రీనివాస్ ట్రెజరర్ జె మహేందర్ బొచ్చు శంకర్,భూమయ్య, వేణుగోపాల్ రావు, కుంట మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.


## భయపడొద్దు పోలీస్ మీతోనే ఉంది & షీ టీమ్ సందేశం




కొత్తగూడెం బ్యూరో మార్చి 31(విజన్ ఆంధ్ర): పాల్వంచ పట్టణంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌లో షీ టీమ్ ఆధ్వర్యంలో డయల్ 112, టి – సేఫ్ యాప్ మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఒ నాగరాజు హాజరై మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న నేరాలపై అమ్మాయిలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని, చెడు మార్గాలకు దూరంగా ఉండి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధన దిశగా ముందుకు సాగాలని తెలిపారు. షీ టీమ్ ఎస్ ఐ రమాదేవి మాట్లాడుతూ, డయల్ 112 ద్వారా పోలీస్, ఫైర్, అంబులెన్స్, మహిళా మరియు శిశు సేవలు వంటి అత్యవసర సేవలను సులభంగా పొందవచ్చని వివరించారు. టి – సేఫ్ – యాప్ ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చని, ఈ యాప్ ద్వారా పోలీసులు ప్రయాణాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. అలాగే, అమ్మాయిలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్‌ను నిర్భయంగా సంప్రదించాలని, 8712682121 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు, షీ టీమ్ కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

## ప్రజలు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా నన్ను కలవచ్చు

### ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ



భూపాలపల్లి జిల్లా మార్చి 30 (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన సేవాభావంలోనే పరమార్థం..

నారాయణపేట మార్చ్ 30 (విజన్ ఆంధ్ర) : సమాజంలో నిరుపేద ప్రజల సేవాలోనే పరమార్థం అని తమ గ్రామంలో గీత మల్టి స్పెషాలిటిహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించి నిర్వీరామంగా 6గంటలు 770 మందికి ప్రజలకు స్త్రీ వైద్యం, జనరల్ సర్జరీ, కిడ్నీ మూత్రశీ కిళ్ళు ఎముకల సమస్యలపై ఉచితంగా మెరుగైన వైద్యం తోపాటు మందులు పంపిణి చేయడంతో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గీత ల్యాప్రో స్కోపిక్ సర్జన్ డాక్టర్ విశ్వనాథ్ తోపాటు వైద్యులను కొల్లం పల్లి గ్రామ సర్పంచ్ మణెమ్మ బాలయ్య ఉప సర్పంచ్ బజరంగ్ ప్రత్యేకంగా అభినందించారు నారాయణపేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబి రాన్నివారు ప్రారంభించి మాట్లాడారు వైద్యులు దైవ సమానులని అన్నారు అనంతరం జనరల్ సర్జన్ డాక్టర్ విశ్వనాథ్ కిడ్నీ డాక్టర్ వివేకానందకట్టి మాట్లాడుతు షుగర్ బిపి అదుపులో పెట్టుకోవాలని వేసవి కాలంలో నీళ్లు ఎక్కువ త్రాగాలని ఎండలో ఎక్కువ తిరగరాదనీ రోజు గంట సేపు నడవాలని చేయాలని మన ఆరోగ్యం మన జీవన శైలివిధానంలో ఉందని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేందర్ గౌడ్ వైద్యులు నరేందర్ రాథోడ్ సునీల్ భరత్ కుమార్ వివేక్ థాసిప్ సిబ్బంది రామకృష్ణ గౌడ్ చరణ్ కార్తీక్ ఆదాం

# పశువులు అక్రమ రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు

## ములుగు ఎస్సై ఉపేందర్ రావు






ములుగు మార్చి 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం ఉదయం ములుగు మండల జంగాలపల్లి పరిసర ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించగా, పశువుల అక్రమ రవాణా చేస్తుండగాటూ 36 ౦ 5700 గల వాహనం లో మొత్తం ఆరు పశువులు ఒక ఆవు, 5ఎద్దులను నిర్బంధించి తరలిస్తుండగా జంగాలపల్లి క్రాస్ వద్ద పట్టుకోవడం జరిగింది, వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి , అట్టి వాహనంలోని పశువులను గోశాలకు తరలించి అట్టి వాహనం యజమాని పై పశువులను తరలిస్తున్న వ్యక్తి పై కేసు చేసినట్లు ములుగు ఎస్ఐ ఉపేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే చట్ట ప్రకారం వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాద్, మార్చి 30 : (విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలో సోమవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ప్రారంభించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులకు ఉపశమనం కల్పించేందుకు వీలుగా తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీఓ ప్రతినిధులు కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా సహకార శాఖ ఇంచార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మాదా సత్యనారాయణ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30,(విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో సహకార రంగ అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలు, ప్రస్తుత కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. సహకార సంఘాల బలోపేతానికి, పారదర్శకంగా సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని మాదా సత్యనారాయణ పేర్కొన్నారు.

జిల్లా అభివృద్ధిలో సహకార శాఖ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, రైతు సంక్షేమానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిని భర్తరఫ్ చేయాలి... వేముల గోపీనాథ్

శాలిగౌరారం, మార్చి 29, (విజన్ ఆంధ్ర): మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ గన్పూర్ ప్రస్తుత శాసన సభ్యుడు కడియం శ్రీహరి...అసెంబ్లీలో మాట్లాడుతుండగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు,మాట్లాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకుడు వేముల గోపీనాథ్ తెలిపారు.నిండు సభలో కడియం శ్రీహరిని గన్ తో కాల్చి పడేస్తానంటూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేయితో సైగలు చేస్తూ బెదిరించడం హేయమైన చర్య అని అన్నారు .అసంబ్లీలో దళితుల పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అగౌరవంగా, అనుచితంగా వ్యవహరించడం సరికాదని, పాడి కౌశిక్ రెడ్డి వెంటనే కడియం శ్రీహరికి, శాసన సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల కౌశిక్ రెడ్డిని శాసనసభ సమావేశాల నుండి భర్తరఫ్ చేయాలన్నారు.

# సాహిత్యంలో ఉన్న మకరందం సంగీతంతో చెవిన వేసుకుంటే మానసిక ఆరోగ్య సమస్యలు కుదుట పడుతున్నాయి

## అబ్బురపరిచే పాటలతో పాటశాల మై మర్చిపోతున్న సాహిత్య సంగీత ప్రియులు

విజన్ ఆంధ్ర(30) హైదరాబాద్: సంగీత సాహిత్యం తో మనిషి జీవనానికి సంబంధం: ఈసాహిత్య సంగీత ప్రయాణం 11వ శతాబ్దంలో నన్నయ కాలం నుండి ప్రారంభమై, భక్తి ఉద్యమాలు, జానపద కళలు, ఆధునిక సినిమా పాటల వరకు అభివృద్ధి చెందింది, ప్రాచీన కావ్యం నుండి శ్రీశ్రీ మహా ప్రస్థానం వంటి విప్లవాత్మక రచనల వరకు తెలుగు సాహిత్యం, సామాజిక మానవీయ దుఃఖాన్ని మరియు సంస్కృతిని ప్రతి బింబిస్తూ నేటి వరకు జానపద, సినీ సాహిత్యం కవుల కలాల ద్వారా విప్లవాత్మక మైన భావోద్వేగ పూరితమైన సాహిత్యాన్ని అందిస్తూ వస్తుంది, పురాణాలలోని అరుదుగా తెలిసిన ఘట్టాలు తెలుగు భాషా, కావ్య సంప్రదాయానికి ఆధార మయ్యాయి, పురాణాలలోని ఘట్టాల నుండి గ్రహించిన ఆఖ్యాన లేదా ఖండ అనే సాహిత్య రచనలు, చరిత్ర విజయ విలాస మరియు అభ్యుదయ ప్రాచుర్యం పొందాయి, తెలుగు సినిమా పాటల సాహిత్యం మరియు సంగీత చరిత్ర 1950ల నుండి అద్భుతమైన పరిణామాన్ని చవి చూసింది, ఆత్రేయ, వేటూరి, సిరివెన్నెల వంటి గొప్ప గీత రచయితలు,




ఘంటసాల, ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, ఇళయ రాజా వంటి దిగ్గజాలు సంగీతాన్ని సాహిత్య విలువలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు, పాత కాలపు మెలోడీల నుండి ఆధునిక బీట్స్ వరకు తెలుగు పాట సజీవంగా ప్రసిద్ధి గాంచుతూ వస్తుంది, తెలుగు సంగీతంలో మనిషి భావాలను, జీవిత గమనాన్ని రాగాలు ప్రతి బింబిస్తాయి, విషాదానికి శివరంజని వంటి రాగాలు, ఆనందానికి వసంత రాగాలు మనిషి మనస్తత్వానికి దగ్గరగా ఉంటూ ప్రకృతితో అనుసంధానిస్తాయి, భావ వ్యక్తీకరణ మనిషిలోని సంతోషం, దుఃఖం. ప్రేమ. విరహం వంటి భావాలను రాగాల సంగీతం ద్వారా పాటలు వ్యక్త పరుస్తాయి, సంగీతం మనిషి మానసిక స్థితిని మార్చే, గుండె వ్యాధుల తీవ్రతను తగ్గించే శక్తి ఉందని చెబుతారు, జీవన అనుబంధం మంచి మనిషి హృదయమున్న మనిషి వంటి చలన చిత్ర పాటలు మానవ సంబంధాలను, మనుషుల స్వభావాలను చిత్రించాయి, ప్రతి కళకు ప్రకృతి యే ప్రేరణ కదా సంగీతంలోనూ అంతే, ప్రకృతి చూపే వ్యత్యాసాలకి వర్ణాలకి బావ దృశ్యాలకి ప్రతి బింబముగా కళాకారుని మనసులో ఉద్భవించినవే వివిధ రాగాలు, కాలం గడిచే కొద్దీ ఎక్కువ తెలుగు పదాలు తెలిసిన రచయతలు తక్కువ అయిపోతున్నారు, పాటశాల అనే పేరుతో సంగీత ప్రియులను ఆకట్టుకుంటూ, ఒక వేదికను ఏర్పాటు చేసి అతి తక్కువ కాలంలోనే ప్రసిద్ధి చెందారు పాటశాల నిర్వాహకులు, సంగీత ప్రియుల్ని ఆకర్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఏటూర్ నాగారం ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్

ములుగు మార్చి 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ప్రజావాణి –గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి భూ సమస్యలకు 32, ఇందిరమ్మ ఇళ్లకు 09, పెన్షన్ 32, ఉపాధి కల్పన 01,ఇతర సమస్యలు 22, మొత్తం 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగం పెంచేలా చూడాలని, బిల్లుల చెల్లింపు లలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ అక్రమంగా నిలువ చేసుకోకుండ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు,




ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ వేణుగోపాలరావు, డిపిఓ వెంకయ్య, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపి ఓ డి లు, ఎంపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో మార్చి 31(విజన్ ఆంధ్ర): జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని లాబరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని పరిశీలించి, పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. రక్త పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, అందుబాటులో ఉన్న టీకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల స్థితిగతులు, అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుక్క కాటుకు గురైన ఒక బాలుడిని పరామర్శించి, అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను



అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీ లో మెడికల్ ఆఫీసర్ స్వప్న టిపిఎమ్ఓ ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

## గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ములుగు మార్చి 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 167 ఫిర్యాదులు ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 (విజన్ ఆంధ్ర ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 167 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరి ప్రియ,డి ఆర్.ఓ రాంరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.జిల్లా కలెక్టర్ దరఖాస్తు దారులతో మాట్లాడుతూ వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చర్చించి అర్జీలను పరిశీలించి సమస్య ను పరిష్కారం చేయాలని ఆదేశించారు పెండింగ్ లో నున్న అర్జీలను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు . ఈ సమావేశం లో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జియో కోఆర్డినేషన్లతో హద్దులు నిర్ణయించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు మార్చి 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సర్వేర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపూర్ గ్రామంలో రీ సర్వే చేపడుతున్న 10580 ఎకరాల భూమిని క్షుణ్ణంగా సర్వే చేయాలని, ప్రతి రైతు భూములను సర్వే నిర్వహించి జియో కోఆర్డినేషన్ ద్వారా హద్దులు నిర్ణయించాలని తెలిపారు.సర్వేయర్లు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# బాధితుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల మార్చి 30 (విజన్ ఆంధ్ర): బాధితుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీకి, జిల్లా నలుమూలల నుండి సుదూర ప్రాంతాల వారు నేరుగా ఫిర్యాదులను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను తెలియజేసిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి ఫిర్యాదుల పట్ల వారి సమస్యల పట్ల వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులలో పొలానికి సంబంధించి – 3, గొడవలకు సంబంధించి – 1, గర్ల్ మిస్సింగ్ సంబంధించి –1, అధిక వడ్డీలకు సంబంధించి – 1, ఇతర విషయాలకు సంబంధించి – 4, మొత్తం 10 ఫిర్యాదులు అందాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ డి.ఎస్పీ. వై మొగిలయ్య, గద్వాల్ శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, ప్రదీప్, టాటాబాబు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ప్రజావాణి కార్యక్రమానికి 138 అర్జీలు**

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 30 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలి – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్క రించడం అధికారుల ప్రాధాన్య కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 101 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కా రానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికలను సమయానికి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రావడం జరుగకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీవో స్రవంతి, డీఆర్‌డీవో రవీందర్, డిపైఎస్ఓ శ్రీనివాస్, డీఏండబ్ల్యూఓ కలీం, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన 2027 నిర్వహణకు సంబంధించి గృహ సముదాయాల బ్లాక్‌లు (హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు)ను ఖచ్చితంగా గుర్తించి, వాటి వివరాలను సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి

### జిల్లా అధికారులను ఆదేశించిన... డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, (విజన్ ఆంధ్ర) సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో జనగణన 2027 విధి విధానాలపై ఆమె సమగ్రంగా చర్చించారు. మే 11 నుంచి ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి జిల్లాలో అవసరానికి 10 శాతం అధికంగా ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి నియమించాలని సూచించారు. నియమితులైన వారి పూర్తి వివరాలను సీఎంఎంఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎన్యుమేటర్ల నియామకంతో పాటు, ముందస్తుగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లను జనాభా ఆధారంగా, రెవెన్యూ గ్రామాలు, పంచాయతీలు, వార్డుల వారీగా హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లుగా విభజించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, ఇళ్లను ప్రత్యక్షంగా గుర్తిస్తూ బ్లాక్‌లను రూపొందించాల్సిందిగా సూచించారు. ఒక్కో హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లో సుమారు 700 నుంచి 850 మంది జనాభా ఉండేలా సమతుల్యంగా విభజన చేయాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో పరిశీలన లేకుండా బ్లాక్‌లను



రూపొందిస్తే, కొన్ని ఇళ్లు మిస్సయ్యే అవకాశం ఉండటంతో పాటు, కొన్నిచోట్ల అధిక జనాభా, మరికొన్నిచోట్ల తక్కువ జనాభా ఉండే ప్రమాదం ఉ ంటుందని,అందువల్ల హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లను నిబంధనలకు అనుగుణంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లను కూడా అవసరానికి మించి 10 శాతం వరకు నియమించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీవో స్రవంతి, డీఆర్‌డీఏ పి డి రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓవరాల్ ఛాంపియన్స్‌గా అదిలాబాద్ జిల్లా క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, (విజన్ ఆంధ్ర) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ 2025 (సెకండ్ ఎడిషన్) పోటీలలో అదిలాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్స్‌గా ప్రథమ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా క్రీడాకారులు, జిల్లా క్రీడల అధికారి జక్కుల శ్రీనివాస్, కోచ్‌లు, సంబంధిత సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. క్రీడా రంగంలో అదిలాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల మధ్య పోటీ వాతావరణంలో అదిలాబాద్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలవడం విశేషమని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడాకారులు భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా సీఎం కప్ పోటీల విజయవంతమైన నిర్వహణలో భాగంగా చేపట్టిన క్రీడా జ్యోతి ర్యాలీలు, ఆన్లైన్ నమోదు ప్రక్రియ, మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీల సమర్థ నిర్వహణ కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఈ విజయానికి క్రీడాకారులతో పాటు కోచ్‌లు, క్రీడా శాఖ సిబ్బంది సమష్టి కృషి కారణమని అభినంది ంచారు. జిల్లా క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని యువత మరింతగా క్రీడల వైపు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రా ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, అధికారులు, పాల్గొన్నారు.

# ఇండ్ల గణన పక్కాగా నిర్వహించాలి

## డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ భారతి హోరికేళి

గద్వాల మార్చి 30 (విజన్ ఆంధ్ర): జనాభా గణన 2027లో భాగంగా మొదట ఈ ఏడాది ఇండ్ల గణనను పక్కాగా చేపట్టాలని డీసీఓ ( డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్) భారతీ హోళికేరి స్పష్టం చేశారు. జనగణనకు సంబంధించిన ప్రాథమిక కార్యకలాపాలపై సోమవారం హైదరాబాద్ నుంచి ఆమె సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ రూపకల్పన, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జనగణన విజయవంతంగా నిర్వహించాలంటే ప్రాథమిక స్థాయిలో చేపట్టే పనులు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ విషయంలో సరైన రూపకల్పన, ఫీల్డ్ వెరిఫికేషన్, సిబ్బందికి సమానమైన వర్క్‌లోడ్ పంపిణీ జరగకపోతే క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించారు. రక్షణ సంస్థలు, సున్నిత ప్రాంతాలు, జాతీయ ఆస్తులకు చెందిన ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటిని సాధారణ జనగణన ప్రాంతాలుగా పరిగణించకూడదని స్పష్టం చేశారు. హెచ్ఎల్‌బీ అనేది జనగణనలో ఒక యూనిట్‌గా పనిచేస్తుందని వివరించారు. ప్రతి హెచ్ఎల్‌బీకి సుమారు 750 800 జనాభా ఉండేలా చూడాలన్నారు. 2011 తర్వాత భారీ మార్పులు జరిగిన నేపథ్యంలో కొత్త లేఅవుట్లు, అపార్ట్‌మెంట్లు, జనాభా పెరుగుదల ఇవన్నీ పరిగణలోకి తీసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలన తప్పనిసరి అని తెలిపారు. ఎన్యుమరేటర్లలో ఒకరికి తక్కువ పని, మరొకరికి ఎక్కువ పని ఉండకుండా సమానంగా బాధ్యతలు కేటాయించాలని సూచించారు. చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు సమన్వయంతో పని చేయాలన్నారు.







జనగణన అనేది ఒక జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. గద్వాల ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో సెన్సెస్ పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, సిపిఓ పాపయ్య, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

## పోలీస్ కమిషనర్, వీరిపై దృష్టి పెట్టాలి

## ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్

. కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 30,.సమాజంలో అవినీతి అక్రమాలు జరిగితే వాటిని నిర్మూలించడానికి అవినీతిని అరికట్టడానికి అవినీతి చేసిన వారిని బహిరంగపరచడానికి సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దీనిని కొంతమంది ఉపయోగించుకొని బ్లాక్ మెయిల్ కు చేసుకుంటూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు ఇలాంటి వారిపై జిల్లా కలెక్టర్ గారు జిల్లా పోలీస్ కమిషనర్ గారు దృష్టి పెట్టాలని కోరుతున్నాం కొంతమంది కుల సంఘాల నాయకులు , విద్యార్థి సంఘం నాయకులమని చెప్పుకునేవారు విద్యాసంస్థలను టార్గెట్ చేసుకొని వారిని సమాచార హక్కు



చట్టం రూపాన ఇబ్బందుల గురిచేస్తూ లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సమాజంలో అవినీతి జరిగినప్పుడు వాటిని సమాచార హక్కు చట్టం రూపంలో సేకరించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేయాలి కానీ దీనిని అడ్డుపెట్టుకొని యాజమాన్యాలను బెదిరిస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు ఇదే వ్యాపారంగా చేసుకుంటూ కొంతమంది జీవిస్తున్నారు ఇలాంటి వారిపై జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని కోరుతున్నాం

# ఏప్రిల్ 2న గ్రామసభలు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 30 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల ప్రగతి వివరాలు ప్రస్తావించాలని సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అన్ని శాఖల్లోని అభివృద్ధి కార్యక్రమాల పూర్తి వివరాలను ఏప్రిల్ 2న జరిగే గ్రామసభల్లో ప్రస్తావించాలన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, తదితర పథకాల గ్రామస్థాయి వివరాలను సేకరించి ఆయా గ్రామసభల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు తరచూ తమ పరిధిలోని పాఠశాలలను, వసతి గృహాలను సందర్శించాలని, ప్రతి శుక్రవారం అక్కడే భోజనం చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు సైతం సంబంధిత అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో తాను ఇటీవల పలు మండలాల్లో పర్యటించి పరిశీలించగా చాలా కార్యాలయాల్లో పాత సామాన్లు అలాగే ఉన్నాయని, సంబంధిత అధికారులు ఆదేశాలు పాటించకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం పనితీరులో చాలా మార్పు రావాల్సి ఉందని, నిర్లిప్తంగా వ్యవహరించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100, 112 సేవల సామర్థ్యాన్ని పెంచిన సీపీ

నిజామాబాద్ మార్చ్30 :( విజన్ ఆంధ్ర) డయల్ 100 మరియు 112 అత్యవసర వ్యవస్థల పనితీరును మెరుగుపరచడానికి, ప్రస్తుతం ఉన్న లోపాలను సరిదిద్దడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలోని ఎస్ఐలు, సీఐలు మరియు అత్యవసర సేవల సిబ్బందికి ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కోసం హైదరాబాద్ నుండి సాంకేతిక నిపుణులను రప్పించి కీలక సూచనలు అందించారు. ౹కమిషనర్ సాయి చైతన్య ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి లేదా ప్రమాద స్థలానికి చేరుకోవడం చాలా ముఖ్యమని సిబ్బందిని ఆదేశించారు. ఆపదలో ఉన్న బాధితులతో మాట్లాడేటప్పుడు ఓపికగా, మర్యాదగా వ్యవహరించాలని, తద్వారా ఖచ్చితమైన వివరాలను సేకరించాలని ఆయన నొక్కి చెప్పారు. కాల్ స్వీకరించేటప్పుడు ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తొలగించడం మరియు క్షేత్రస్థాయి అధికారులకు సమాచారాన్ని వేగంగా బదిలీ చేయడంపై ఈ శిక్షణ ప్రధానంగా సాగింది. నేర నియంత్రణలో కంట్రోల్ రూమ్ మరియు బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ల మధ్య సమన్వయం అత్యవసరమని నిపుణులు వివరించారు. ౹కమిషనర్ ఆదేశాల మేరకు, ప్రతి స్థాయిలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా కాల్ స్టేటస్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఉన్నతాధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ 'అవేకనింగ్' (అవగాహన) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (అడ్మిన్) బి. బస్వారెడ్డి, హైదరాబాద్ నుండి వచ్చిన చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రాజీవ్ కృష్ణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరీష్ కృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య, వివిధ పోలీస్ స్టేషన్ల రైటర్లు మరియు డయల్ 100/112 సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు గ్యాస్ సరఫరాపై అపోహలు పడవద్దు

## జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

## కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు మార్చి 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం ములుగు లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలోని ఎల్ పి జి లక్ష్మీ హెచ్ పి గ్యాస్ గోదాం ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోదాం లో నిల్వ ఉన్న ఎల్పిజి హెచ్ పి గ్యాస్ సిలిండర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు స్టాక్ నిలువలు రిజిస్టర్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడిన ప్రజల నుంచి అధిక రుసుము వసూలు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ప్రజలు ఎలాంటి ఆందోళనలకు,అపోహలకు గురికావద్దని,గ్యాస్ కొరత ఉందంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని స్పష్టం చేశారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో పౌర సరఫరాల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ కన్వీనర్, సివిల్ సప్లై అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బాలికలను అపహరించి అత్యాచార యత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

## బాలికలపై నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ హెచ్చరిక

నిర్మల్ జిల్లా, మార్చి 30,(విజన్ ఆంధ్రా); నిన్న నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ ప్రాంతంలో ఇద్దరు బాలికలను అపహరించి, అత్యాచార యత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులు అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్ లను నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాల ప్రకారం, ఇద్దరు బాలికలను అపహరించి వారిపై అత్యాచార యత్నం చేయడానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, నిందితులపై పోక్సో చట్టం (POCSO Act) కింద కేసులు నమోదు చేయడమే కాకుండా, బాధిత బాలిక ఎస్సీ వర్గానికి చెందినది కావడంతో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం (SC/ST Atrocities Act) కింద కూడా కేసులు నమోదు చేయడం జరిగింది. బాలికలను అపహరించి అత్యాచార యత్నానికి



పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలపై నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్పష్టం చేశారు.

# మల్కాజిగిరిలో... నకిలీ టాక్స్ ఆఫీసర్స్..!

## నకిలీ ఐడి కార్డుతో లక్షల్లో వసూళ్ళు...లబోదిబోమంటున్న ప్రజలు...!

## పట్టింపు లేని జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు...?

మల్కాజిగిరి, మార్చి 30, (విజన్ ఆంధ్ర): మీరు మల్కాజిగిరి వాసులా...? జీహెచ్ఎంసి కి ఇంటి టాక్స్ కడుతున్నారా...జరా జాగ్రత్త. జిహెచ్ఎంసి ముసుగులో జిహెచ్ఎంసి ఐడి కార్డు ధరించి మేము మీకు టాక్స్ తగ్గిస్తాం అంటున్న కేటుగాళ్లు కాలనీలలో ఇంటి ఇంటికి తిరుగుతూ వారిని నమ్మబలికి, మేము మీకు టాక్స్ తగ్గిస్తామని చెప్పి ఇంటి యజమానుల దగ్గర నుంచి వేలాది రూపాయలు తీసుకొని ఉడాయిస్తున్నారు. అసలు టాక్స్ ఆఫీసర్ రాగా ఒక్కసారి ఖంగు తిన్న టాక్స్ పెయిర్స్ తాము మోస పోయామని లబోదిబో మంటున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరిగిన ఈ సంఘటన ప్రజలను అయోమయంలో పడేస్తుంది. ఈఘటన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని, వినోభ నగర్, ఓల్డ్ నేరేడ్మెట్ లో జరిగింది. నకిలీ జీహెచ్ ఎంసీ ఐడెంటిటీ కార్డులతో కాలనీలో తిరుగుతూ, మీ ఇంటికి టాక్స్ కట్టాలి...లేకుంటే జరిమానా విధిస్తాం అంటూ యజమానులను బెదిరింపులకు గురి చేస్తారు.. ట్యాక్స్ ఎక్కువ వచ్చింది అని ఎవరైనా అంటే...మీకు మేము ఉన్నాం.. ఎలాంటి భయం అక్కర్లేదు. మాకు ఇచ్చేది ఇస్తే మేము,మీ ఇంటి టాక్స్ తక్కువ చేస్తాము అని చెప్పి, ' ఫోన్ పే'లో డబ్బులు తీసుకుని వెళుతున్నారు.ఆ తర్వాత ఫోన్లు స్విచ్ ఆఫ్ చేస్తున్నారు. అనుమానం వచ్చి, ఇంటి యజమానులు తిరిగి వారికి ఫోన్ చేస్తే, వారి



ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాని బాధితులు వాపోయారు. అసలు మల్కాజ్గిరి జిహెచ్ఎంసిలో ఏం జరుగుతుంది అని ప్రజలు మండిపడుతున్నారు, ఎవరిని నమ్మాలో అర్థం కావట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, ఏది నిజం అని తెలుసుకోకుండా టాక్స్ ఆఫీసర్ ఏం చేస్తున్నారు..? జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, సర్కిల్ కమిషనర్ లు ఏం చేస్తున్నారు అని ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి నకిలీ ట్యాక్స్ టాక్స్ ఆఫీసర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు తగిన న్యాయం జరగాలని ప్రజలు కోరుతున్నారు

# సైనిక్ వెల్ఫేర్ అధికారికి లక్షా రూపాయల విరాళం ఇచ్చిన లిటిల్ స్కాలర్ యాజమాన్యం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 (విజన్ ఆంధ్ర ): లిటిల్ స్కాలర్ స్కూల్, మెట్టుగడ్డ మేనేజ్ మెంట్ అరుంధతి రాయ్ ఒక లక్ష రూపాయలు సైనిక్ వెల్ఫేర్ కు లక్షా రూపాయలు విరాళంగా చెక్కును జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి డా. శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ .వేణుగోపాల్, వినోద్ కుమార్, వెంకట్, మునీర్, లక్ష్మి పాల్గోన్నారు. ఈ రకంగా దేశములోని సైనికులుకు విరాళంగా ఇవ్వటం చాలా గొప్ప విషయం అని సైనిక్ అధికారి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ దారులను అభినందించారు .



# మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం

**రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి - క్షేమంగా ఇంటికి తిరిగి రండి**
**330 మంది ఆటో, టాక్సీ, లారీ, కార్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు**
**నిష్ణాతులైన వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ**
**50 డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాల అందజేత**
**"అరైవ్ అలైవ్" లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను అరికట్టవచ్చు**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



బోథ్ , మార్చి 30, (విజన్ ఆంధ్ర) జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం సందర్భంగా సోమ వారం మధ్యానం బోథ్ మండల కేంద్రంలో పరిచయ గార్డెన్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ, కార్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ఆటోలలో ఇలాంటి అసంఘిక కార్యకలాపాలు చేయవద్దని, డ్రైవర్లకు ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష లో బోథ్ చెందిన 330 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ నిష్ణాతుడైన కంటి వైద్యులు డాక్టర్ బి రామకృష్ణ ఎంఎస్ ఆప్తమాలజీ, వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద 50 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇచ్చారు. నలుగురికి శస్త్ర చికిత్సలు అవసరం ఉండగా వారిని ఆదిలాబాద్ పట్టణంలో ఉచితంగా వైద్య సేవలు అందించనునట్లు తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, గంజాయి మాదకద్ర వ్యాలు లాంటి వాటివి తరలకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్థానిక నాయకులు ఆడే గజేందర్, బోథ్ సీఐ డి గురుస్వామి, ఎస్ఐ లు వి పురుషోత్తం,జి సంజయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, ఆత్మ చైర్మన్ గొల్ల రాజు, స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చి 30 (విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 30 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 25, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, హౌసింగ్ 2,మున్సిపాలిటీ ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి ,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## సోనాలకు 1 కోటి 15 లక్షలతో సెంట్రల్ లైటింగ్

**రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో మాజీ ఎంపీపీ అసెంబ్లీలో భేటీ**



సొనాల,మార్చి 30, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా సొనాల మండలానికి కిన్వాట్ అంతరాష్ట్ర రహదారిపై ఒక కోటి 15 లక్షల రూపాయలతో 900 మీటర్ల పొడువులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు మోక్షం లభించనుందని బోథ్ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుల శ్రీనివాస్ అన్నారు. సోమ వారం అసెంబ్లీలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలుసుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందించిన రిఫరింగ్ లెటర్ ను మంత్రి కి ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే ఉన్నతాధికారి మోహన్ నాయక్ తో మాట్లాడి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆత్మీయ పలకరింపు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుల శ్రీనివాస్ ను ఆత్మీయంగా పలకరించారు. దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏర్పడిన సాన్నిహిత్యం ఇప్పటికీ కొనసాగుతుందని పేర్కొన్నారు. సోనాల అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి పేర్కొన్నారు..

## జన గణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చి 30 (విజన్ ఆంధ్ర): జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారాహాచేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు / 750–800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి జయమ్మ, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ ఫౌండేషన్ జిల్లా కలెక్టర్ వినతిపత్రం

**చౌటకూర్ మండలం ఎంపీడిస్లారి కంపెనీ సి ఎస్ ఆర్ ఫౌండేషన్ నిధులు గ్రామ అభివృద్ధి..**



చౌటకూర్ మార్చి 30( విజన్ ఆంధ్ర) :– చౌటకూర్ మండల కేంద్రంలోని ఎంపీడిస్లారి కంపెనీ సి ఎస్ ఆర్ ఫౌండేషన్ నిధులు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ కొత్తగా మొదటి అడుగు వేశారు. గ్రామంలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ (అండర్గ్రౌండ్ నాల్) మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ పార్కాల రాంరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "కంపెనీ యాజమాన్యం నుంచి అధికారపూర్వక వినతిపత్రం తీసుకుని వస్తే, సి ఎస్ ఆర్ నిధుల మంజూరుకు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కాల రాంరెడ్డి, రామా గౌడ్, జైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు అశోక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చ్ 30 (విజన్ ఆంధ్ర): మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో ఏప్రిల్ 5 న బాబు జగ్ జీవన్ రామ్ జయంతి ,ఏప్రిల్ -11న జ్యోతిబా పూలే , మరియు ఏప్రిల్ -14 డా,,బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య చర్యలు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుల బేధం లేకుండా అన్ని కులాల నాయకులు ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి సాహితీ, భువనగిరి డీఎస్పీ రవీందర్,ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాం సుందర్, వివిధ సంఘాల నాయకులు , ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లకు పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య చికిత్స

ములుగు మార్చి 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం ములుగు పోలీస్ స్టేషన్ , వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష, బీపీ షుగర్ ఇతర ఇతర వ్యాధులకు సంబంధించిన టెస్టులను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందనీ ములుగు జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో మంచి నైపుణ్యత గల డాక్టర్ల బృందం వస్తుంది కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియం చేసుకోగలరని ములుగు ఎస్పై ఉపేందర్ రావు ఒక ప్రకటనలో కోరారు.

## అంబేద్కర్ విగ్రహ స్థాపణ కోసం భూమి పూజ

**ఏప్రిల్ 14న విగ్రహ ఆవిష్కరణ**



జన్నారం, మార్చ్ 30 (విజన్ ఆంధ్ర) : అంబేద్కర్ విగ్రహం స్థాపన కోసం భూమి పూజ చేశారు. జన్నా రం మండలంలోని మొర్రిగూడ గ్రామంలోని ఎస్సి కాలనిలో అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించుటకు సోమవారంరోజున సర్పంచ్ విజయ లచ్చన్న, అంబే ద్కర్ సంఘం నాయకులు కలసి భూమి పూజ చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన జరిగే డా క్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా అదే రోజు విగ్రహా ఆ విష్కరణ కార్యక్రమం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్య క్షుడు సిటీమల భరత్ కుమార్, మాజీ జడ్పిటీసీ పంకజా, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, రిటైర్డ్ టీచర్ పిట్ట రాజారావు, కామెరా రాజాం, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

## బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలన

**రిబ్బన్ కట్ చేసి నూతన గదిని ప్రారంభించిన మహిళా కానిస్టేబుళ్లు**
**గంజాయి, గుడుంబా, రాయితీ బియ్యం, పశువుల అక్రమ రవాణా పై దృష్టి సారించాలి.**
**గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లాలో మహిళల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమ వారం బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు మహిళా పోలీసు సిబ్బంది నిత్యవసర అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుళ్లు రిబ్బన్ కట్ చేయించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన గదిని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామస్థాయిలో జరిగే ప్రతి అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మండల పరిధిలో గంజాయి లేకుండా గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని అదేవిధంగా గుడుంబా లేకుండా, ప్రభుత్వ రాహితీ బియ్యం అక్రమంగా తరలకుండా, పశువుల రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్ కేసులు పూర్తి చేసి చార్జిషీట్‌లు దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సిఐ డి గురుస్వామి, బజార్హత్నూర్ ఎస్ఐ జి సంజయ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలి

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**
**బాధితులకు అండగా నిలవాలి..**
**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో సోమవారం వివిధ ప్రాంతాల నుండి 09 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా 'బంగారు సరస్వతి' 90 వ జన్మదినోత్సవం



మల్కాజిగిరి, మార్చి 30, (విజన్ ఆంధ్ర): బంగారు మల్లేశ చారి, తన కన్న తల్లి 'బంగారు సరస్వతి' జన్మదినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కన్న తల్లిదండ్రులను మించిన దైవం లేదు. ఇది జగమెరిగిన సత్య అన్నారు. తన మాతృమూర్తి బంగారు సరస్వతి 90 వ పుట్టినరోజు వేడుకను కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకున్నామని బంగారు మల్లేశ చారి తెలిపారు. ఈ సందర్భంగా తన తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి, కుటుంబ సభ్యులు అందరం ఆమెకు మంగళహారతినిచ్చి, పాదపూజలు చేసి, ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు,అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్ళు అందరూ తన కన్న తల్లి జన్మదినోత్సవ వేడుకలో పాలుపంచుకున్నారని బంగారు మల్లేశచారి తెలిపారు.

## బాలికలు అందరికి హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మల్కాజిగిరి, మార్చి 30, (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్, హాస్టల్స్, స్కూల్స్ లోని 14 నుంచి 15 సంవత్సరాల వయసు గల బాలికలు అందరికి హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి, సంబంధించిన అధికారులను ఆదేశించారు. సోమవారం కీసర మండలంలోని ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో భవిష్య త్తులో గర్భాశయ క్యాన్సర్ నివారణకై బాలికలకు హెచ్ పీవీ వ్యాక్సినేషన్ అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వ్యాక్సిన్ ఎంత డోసు ఇస్తున్నారని ఆయన అడిగి తెలుసుకు న్నారు. వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు కలెక్టర్ హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ అందజేసారు. జిల్లాలోని బిసి, ఎస్సీ, మైనారిటి రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూల్స్ లలోని బాలికలకు కూడా హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య అధికారికి సూచించారు. దీనికి సంబంధించి డీఎంహెచ్ ఓ సంబంధిత శాఖల సమన్వయంతో పిల్లలందరిని మొబిలైజ్ చేసుకొని వ్యాక్సిన్ అందించేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా 24/7 పీహెచ్ సీలు ఏవైతే ఉన్నాయో అన్నింటిలో కూడా ఈ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పిస్తూ, అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఇంకెక్కడైనా వేరే చోట్ల ఉంటూ పని చేస్తున్న వారిని, ఇంకేదైనా ఇబ్బందుల్లో ఉన్న వారిని గుర్తించి వారందరినీ కూడా మొబిలైజ్ చేసి వారికి కూడా వ్యాక్సినేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. అంతే కాకుండా గ్రామాలలో కూడా తల్లి దండ్రులు, బాలికలు స్వచ్ఛందంగా వచ్చి వ్యాక్సిన్ తీసుకునేలా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్, పిహెచ్ సి సెంటర్ ను పరిశీలించారు. దీనికి అవసరమైన మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందులో ఏమేమి పనులు చేయిస్తారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. అదనంగా నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మందుల గదిని పరిశీలించి, ఎక్స్పైరీ డేట్ పరిశీలించి, మందులు అందించాలని కలెక్టర్, సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో కీసర్ ఆర్డిఓ రాజేష్, జిల్లా డిఎంఅండ్ హెచ్ఓ ఉమాగౌరి, డిప్యూటి డిఎంహెచ్ఓ సత్యవతి, కౌశిక్ పిఓ, పిహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ మంజుల, పలువురు బాలికలు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీ బడ్జెట్ రూ 107.30 లక్షలు..

## అభివృద్ధికి అందరూ సహకరించాలి..

## మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత..

సూర్యాపేట మార్చి 30:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట మున్సిపాలిటీ నూతన పాలక మండలి ఎన్నిక అయ్యిన తదుపరి మొదటి సమావేశం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ మరియు 2026-27 సంవత్సరం ముసాయిదా బడ్జెట్ సమావేశాన్ని పట్టణంలోని రవి మహాల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశ పెట్టినరూ 107.30 లక్షల బడ్జెట్ ను ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ పురపాలక సంఘము సూర్యాపేట నకు 2026-27 సంవత్సరానికి ఇంటి పన్నులద్వారా రూ 1775 లక్షలు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ 600 లక్షలు ఆదాయము నాన్ -ట్యాక్స్ ల ద్వారా అద్దెల ద్వారా రూ 204.50 లక్షలు, పరిశుద్ధ్య విభాగం ద్వారా రూ 111.50 లక్షలు పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ 1568.50 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ 330.50 లక్షలు, డిపాజిట్లు, రుణాల రూపంలో రూ 110 కోట్లు, నాన్ ప్లాంట్ నిధులు రూ 620



లక్షలు, ప్లాన్ నిధులు రూ 5170 లక్షలు, ఇతర నిధులు రూ 240 లక్షలు. మొత్తం కలిపి రూ 10730 లక్షల అంచనా బడ్జెట్ ను రూపొందించుట జరిగింది అన్నారు.అదే విధంగా వచ్చిన ఆదాయం లో సిబ్బంది వేతనాలకు రూ 1420 లక్షలు, పరిశుద్ధ్య నిర్వహణకు రూ 522 లక్షలు, విద్యుత్ ఛార్జిలకు రూ 344 లక్షలు, రుణాలు చెల్లింపులకురూ 406 లక్షలు, గ్రీన్ బడ్జెట్ కు రూ 459 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ కు రూ 445 లక్షలు, సాధారణ పరిపాలన కు రూ 219.20 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చుకు రూ 7.50 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ వేయం కు రూ 255.77 లక్షలు ప్రజా సౌకర్యల ఖర్చు కు రూ 65.73 లక్షలు,అభివృద్ధి పనులకు రూ 445.80 లక్షలు, డిపాజిట్లు, రుణాలు చెల్లింపుకు రూ 110 లక్షలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబోవు నాన్ ప్లాన్ గ్రాంట్ క్రింద అభివృద్ధి పనులకు రూ 620 లక్షలు, ప్లాన్ గ్రాంట్ క్రింద పనులకు రూ 2460 లక్షలు, ఇతర నిధుల క్రింద అభివృద్ధి పనులకు రూ 2950 లక్షలు మొత్తం రూ 10730 లక్షలు కేటాయించుట జరిగింది అన్నారు. మున్సిపాలిటీ కి వచ్చే ప్రధాన ఆదాయం మొత్తం కూడ సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లుల చెల్లింపులు, పరిశుధ్య,నీటి సరఫరా, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కు ఖర్చు అవుతున్నాయని అన్నారు.పట్టణభివృద్ధికి ఆదాయ సమకూర్చుకొని అభివృద్ధి చేసుకొనుటకు ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, మున్సిపాల్ పాలక మండలి సభ్యులు సహకరించాలి అన్నారు. అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కౌన్సిలర్ లు తమ వార్డు సమస్యలను ఛైర్పర్సన్ మరియు కమీషనర్ దృష్టి కి తీసుకొని వచ్చారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ యం.డి. షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మన్ బుర్ర కొమురయ్య , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కు గణ సన్మానం

భూపాలపల్లి జిల్లా మార్చి 30 (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా పదవి చేపట్టిన బుర్ర కొమురయ్య గౌడ్ ను పుష్పగుచ్చమిచ్చి శాలవతో సన్మానించిన తన1991 బ్యాచ్ 10 వ తరగతి మిత్రబృందం, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కూడా పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. బుర్ర కొమురయ్య మాట్లాడుతూ... సన్మానించడం చాలా సంతోషంగా ఉ ందని ఎప్పుడైనా ఏ అవసరం ఉన్న తనని నిర్భయంగా కలవచ్చని తన వంతు సహాయం చేస్తానని అనడం జరిగింది మిత్రులు ఒక చిన్న కోరిక మన జంగేడు పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని కోరగా . సానుకూలంగా స్పందించిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ తమ వంతు కృషిచేసి మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తురి మాలతి బోయిని ఓదెలు శ్రీరామ్ విజయభాస్కర్ రెగల్ల సదానందం కొలంగరెత్ శ్రీనివాస్ గుగులోతు(గడ్డం) రాజు కుసుమ చంద్రశేఖర్ తాల్లపల్లీ రమేష్ బత్తుల రాజయ్య జనగాం శ్రీను ఎం ఖరీం తోటస్వామి పాల్గొనడం జరిగింది.

# హన్మకొండ టీపీసీఈ క్యాంపస్ డైరెక్టర్ తాళ్ల చైతన్య బి కు డాక్టరేట్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 30 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ జిల్లా కాజీపేటలోని తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (టీపీసీఈ) క్యాంపస్‌లో జరిగిన తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ చైతన్య బి కి పీహెచ్ డి ప్రదానం చేసినట్లు చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. సోమవారం ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో, తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ శ్రీ తాళ్ల మల్లేశం, తాళ్ల చైతన్య బి తన పిహెచ్.డి థీసిస్‌ను కేఎల్‌ఈఎఫ్ విజయవాడకు సమర్పించారని హైలైట్ చేశారు. "ఐసోక్సజోల్, థయాజోల్, థయాడియాజోల్, ఐసాటిన్ మరియు బెంజిమిడజోల్ డెరివేటివ్‌ల సంశ్లేషణ మరియు జీవసంబంధ స్క్రీనింగ్" అనే శీర్షికతో ఉన్న ఈ థీసిస్‌పై, కేఎల్ విశ్వవిద్యాలయం, రసాయనశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఎ. వెంకటేశ్వరరావు మరియు కిట్స్ వరంగల్, రసాయనశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రభాకరచారి ల సంయుక్త పర్యవేక్షణలో పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు.ఆమె డాక్టరేట్ పరిశోధన ఔషధ రసాయన శాస్త్ర రంగంలోని క్యాన్సర్ నిరోధక ఉత్పన్నాలపై కేంద్రీకరించబడింది. తన పరిశోధన సమయంలో, చైతన్య సై ఇండెక్స్ & స్కోపస్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ జర్నల్స్‌లో నాలుగు పరిశోధన పత్రాలను మరియు జాతీయ స్థాయిలో నాలుగు కాన్ఫరెన్స్ పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా, చైర్మన్ తాళ్ల మల్లేశం చైతన్యను అభినందిస్తూ, ఈ ఘనతతో వారి కుటుంబంలో ఇప్పుడు మూడు డాక్టరేట్లు అయ్యాయని, వారి ఇద్దరు కుమారులు డాక్టర్ తాళ్ల వంశీ, డాక్టర్ తాళ్ల వరుణ్‌లు డాక్టరేట్లు పొందారని, ఇప్పుడు వారి కోడలు కూడా అత్యున్నత పట్టా సాధించారని పేర్కొంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది తాళ్ల పద్మావతి విద్యాసంస్థల సమూహం అనేక పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలతో మరింతగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని కూడా ఆయన అన్నారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఆర్ వేలు, డైరెక్టర్లు వరుసగా డాక్టర్ తాళ్ల వంశీ, డాక్టర్ తాళ్ల వరుణ్-వైష్ణవి, సిబ్బంది మరియు విద్యార్థులు పిహెచ్.డి సాధించిన డాక్టర్ బి చైతన్య కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# మంచిర్యాల శుభ్రత... ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత

## మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

## 56 వ డివిజన్ లో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 30,(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ లో మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, 56 వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్ తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ మంచిర్యాల శుభ్రత - ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం వల్ల వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించబడుతాయని అన్నారు. 56 వ డివిజన్లో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి డివిజన్ ప్రజలకు వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే కార్పొరేటర్ నల్ల శంకర్ డివిజన్ లో ఉన్నటువంటి



సమస్యలను ముఖ్యంగా డ్రైనేజి, రోడ్లు, మరియు మంచినీటి సమస్య పనులను వర్షాకాలంలోపు ముందుగా పూర్తి చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు.కట్ట పోచమ్మ ఆలయం నుండి నాగదేవత ఆలయం వరకు స్థానికులకు ఉపయోగపడేవిధంగా పార్కు ఏర్పాటు చేయాలని తెలుపగ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు తెలియజేసి పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, శానిటేరి ఇన్స్పెక్టర్ వైకుంఠం, డివిజన్ జవాన్ మెరుగు శంకర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏటిసిఎస్ టిలో కాంస్యం అందించిన దుద్యాల గోపాలకృష్ణయ్య ముదిరాజ్



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 30 (విజన్ఆంధ్ర): ఆసియా టైక్వాండో చాంపియన్షిప్ సెలెక్షన్ ట్రయల్స్ లో తెలంగాణకు కాంస్యం అందించామని రామయ్య గూడు చెందిన దుద్యాల గోపాల కృష్ణయ్య ముదిరాజ్ సోమవారం ఒకటపటంలో తెలిపారు. బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియంలో జరిగిన "27వ ఆసియా టైక్వాండో ఛాంపియన్‌షిప్ లి9వ ఆసియా టైక్వాండో పూమ్సే ఛాంపియన్‌షిప్" జాతీయ స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన దూద్యల గోపాల కృష్ణయ్య ముదిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చి తృతీయ స్థానం సాధించారు. పోటీల వివరాలు: రికాగ్నైజ్డ్ పూమ్సే ఇండివిజ్వల్ అండర్ 50 ఇయర్స్ ఏజ్ గ్రూప్ నందు మొదటి స్థానం:సర్వీసెస్ ప్లేయర్, రెండవ స్థానం:ఎస్.ఎస్.బి ప్లేయర్, మూడవ స్థానం: వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల రామయ్యగూడకు చెందిన దుద్యాల గోపాల కృష్ణయ్య ముదిరాజ్. రామయ్య గూడకు చెందిన దుద్యాల గోపాల కృష్ణయ్య ముదిరాజ్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గోపాల కృష్ణయ్య, గతంలో వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మెడలిస్ట్‌గా గుర్తింపు పొందారు. కఠినమైన పోటీలో సర్వీసెస్, ఎస్.ఎస్.బి వంటి బలమైన జట్లతో తలపడి, తెలంగాణ రాష్ట్రం తరపున మూడవ స్థానంలో నిలిచి తన సత్తా చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి ప్రాతినిధ్యం వహించే క్రమంలో ఈ విజయం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తన విజయానికి సహకరించిన ఉన్నతాధికారులకు, హ్యూమన్స్ ఫిట్ టైక్వాండో అకాడమీ సభ్యులకు, తైక్వాండో అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ ఘనత పట్ల తోటి పోలీస్ అధికారులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం చేయాలి..

**వార్డు సమస్యల పరిష్కారంలో పాలక మండలి కీలక పాత్ర**

**ఆదాయ వనరులు పెంచి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి**

**పన్నులు, బిల్లుల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచాలి..**

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**




సూర్యాపేట మార్చి 30:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం స్థానిక రవి మహాల్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 ముసాయిదా బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం మున్సిపల్ పాలక మండలి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.నూతన పాలక మండలి తొలి సమావేశంలోనే రూ.107.30 లక్షలతో తో బడ్జెట్ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ బడ్జెట్ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించి పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మున్సిపాలిటీకి రావలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లులు, ఇతర బకాయిల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచి సమయానికి చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. అక్రమ భవన నిర్మాణాలను అరికట్టి, మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడంపై దృష్టి సారించాలని, గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీ సాధించిన గుర్తింపును తిరిగి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత, వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, కమీషనర్ సి. ఎచ్. హన్మంతరెడ్డి, మున్సిపల్ పాలక మండలి సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట మార్చి 30:(విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు..సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 33 దరఖాస్తులు, డి ఆర్ డి ఏ 6, డి పి ఓ 5, డి డబ్ల్యూ ఓ 5, మిగిలిన 29 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ




సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జిల్లా పరిషత్ శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైరు.

# ఆశా వర్కర్లను కాంట్రాక్టు ఉద్యోగులుగా ప్రభుత్వమే గుర్తించాలి..



సూర్యాపేట మార్చి 30:(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో వేలాదిమంది పనిచేస్తున్న ఆశ వర్కర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం కనీస కాంట్రాక్ట్ వర్కర్ గా గుర్తించి కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని కవిత రాష్ట్ర కన్వీనర్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ కవిత రాష్ట్ర కన్వీనర్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు సంయుక్తంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెలకు 18 వేల రూపాయలు కనీస వేతనం మంజూరు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం వెంటనే కల్పించాలని ప్రతి ఆశాకు 10 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం మరియు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మెడికల్ డిపార్ట్మెంట్లో నూతనంగా విడుదల చేసిన నోటిఫికేషన్లు ఆశల ఆరాధన బట్టి ఏఎన్ఎం. జిఎన్ఎమ్ ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టులలో ఉద్యోగాలు ఇవ్వాలని ఏదైనా ప్రమాదవశాత్తు డ్యూటీలో చనిపోయిన ఆశకు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు గత కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సర్వేలు పోలియో ఎన్నికల విధులు మరియు పరీక్ష పనికి సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు అక్రమంగా తొలగించిన ఆశలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ రాస్తారోకో కార్యక్ర మంలో ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు రాధా,భాగ్యలక్ష్మి, విజయ్ కుమారి, సైదమ్మ, ఉమా, హుస్సేనీ, సోమక్క, జ్యోతి, కలెక్ట సుధా, సరస్వతి, అరుణ, సీత, జయమ్మ, సక్కుబాయి, రెహానా, బైనాబాయి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గౌరవ సలహాదారులు శ్యామల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 విజన్ ఆంధ్ర : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక రోజు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, ప్రసూతి & గైనకాలజీ, కంటి వైద్యం, మహిళల ఆరోగ్య నిపుణులు తదితర విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని కలెక్టరేట్ సిబ్బంది మరియు సాధారణ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా కలెక్టరేట్ ఉద్యోగులకు,కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమం కు వచ్చిన అర్జీ దారులు,ప్రజలకు రక్తపోటు (బీపీ), షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రత్యేక ఆరోగ్య శిబిరం ను సందర్శించి వైద్య పరీక్షలు గురించి తెలుసుకున్నారు .అధికారులు,ఉద్యోగులు ప్రత్యేక వైద్య క్యాంపును సద్వినియోగం చేసుకుని ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించుకుని డాక్టర్ల సలహాలు, మందులు తీసుకోవాలని సూచించారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ వైద్య శిబిరాన్ని సందర్శించి స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది సేవలను వారు అభినందించారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ప్రజావాణి కార్యక్రమానికి 138 అర్జీలు**

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 30 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రెంటిస్ పూర్తి చేసిన అభ్యర్థులకు పంపిణీ చేసిన కలెక్టర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 30 (విజన్ ఆంధ్ర ): జిల్లాలో 52 రోజుల శిక్షణ పొంది 40 రోజుల అప్రెంటిస్ పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణత సాదించిన రెండవ బ్యాచ్ కు చెందిన 80 మంది లైసెన్స్ సర్వేయర్ లకు సర్టిఫికెట్ లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అందచేశారు అదే విధంగా మొదటి బ్యాచ్ లో పరీక్ష పెయిలై సప్లిమెంటరీ పరీక్ష లో ఉత్తీర్ణులైన 20 మంది కి కూడా సర్టిఫికెట్ లు అంద చేశారు. కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరి ప్రియ, సర్వే



ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.అశోక్,సూపరింటెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.